www.andhrajyothy.com


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

జగిత్యాల

20

బుధవారం | 9-8-2017



అక్కడికక్కడే

పరిష్కారం

9




వెంగళాపూర్‌లో రాజవ్వ రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో, తహసీల్దార్

- గ్రామాలకు తరలిన రెవెన్యూ అధికారులు
- జిల్లాలో 266 రెవెన్యూ గ్రామాలు
- ఒక్కో గ్రామానికి రెవెన్యూ అధికారి
- అందుబాటులో లేనిచోట డీటీ, ఆర్ఐతో పాటు వీఆర్ఏలకు విధులు
- ఆన్‌లైన్‌లో భూముల వివరాలు

ఎన్నో ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు తీరుతున్నాయి. గ్రామం యూనిట్‌గా అధికారులు స్థానికంగా రెవెన్యూ రికార్డులు సరిచేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ పాస్‌బుక్‌లు, పహణీలు పరిశీలిస్తున్నారు. సమస్య ఉంటే అక్కడే పరిశీలించి, స్థానికులను విచారించి రికార్డులు సరిచేస్తున్నారు. అధికారులే ఇంటికి వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండటంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. రికార్డుల నిర్వహణ సరిగా లేక పోవడంతో రోజు రోజుకు భూ వివాదాలు పెరుగుతున్నాయి. భూముల వివరాల కంప్యూటరీకరణతో పూర్తిస్థాయిలో సమస్యలు పరిష్కారం కానున్నాయి.

◆ ఆంధ్రజ్యోతి, జగిత్యాల





చిరుతపులి కళేబరం

రాజేశ్వర్‌రావుపేట శివారులో

చిరుతపులి కళేబరం

- ఇబ్రహీంపట్నం 7

ఎత్తిపోతలతో ఎస్సారెస్పీకి పునరుజ్జీవం



శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

- రివర్స్ పంపింగ్ ద్వారా ఎగువకు 'కాళేశ్వరం' నీరు
- కీలకంగా మారనున్న వరదకాలువ
- రేపు పనులకు శంకుస్థాపన, పోచంపాడ్‌లో సభ

8

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి,కరీంనగర్

హరితహారం పనులపై

నిర్లక్ష్యం వద్దు

- ముగ్గురు ఉద్యోగులకు షోకాజు నోటీసులు
- అయిలాపూర్ శివారులో మొక్కలను పరిశీలించిన కలెక్టర్ శరత్

పంచాయతీ ఈవోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ శరత్



- కోరుట్ల రూరల్ 3

అంతర్జాతీయ స్థాయికి

సీఎస్‌కేఐ క్రీడాకారులు

● ఒలింపిక్స్ లక్ష్యంగా అకాడమీ ఏర్పాటు
● సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ ఈ శ్రీనివాస్



ఇంటర్వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా (సీఎస్‌కెఐ) క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్, అంతర్జాతీయ కరాటే కోచ్ ఈ శ్రీనివాస్ అన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా జిల్లాకు సీఎస్‌కెఐ అకాడమిని తెచ్చామని ఈ అకాడమిలో 36 మంది క్రీడాకారులకు ప్రత్యేకంగా ఒలంపిక్స్ స్థాయి శిక్షణను ఇస్తున్నామని, మహిళల ఆత్మ రక్షణ క్రీడగా కరాటే ప్రశంసలు అందుకుంటుందని ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఆంధ్రజ్యోతి: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

శ్రీనివాస్: జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ మంచి ప్రతిభను చాటుతున్నారు. జిల్లాలో 45 సంవత్సరాలుగా అనేక మంది కరాటే మాస్టర్లు శిక్షణ అందిస్తున్నారు. జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ నేషనల్ అకాడమీ నుంచి ఈ అంజనా, కె రాజా, ఎస్ శృతి, జి శ్వేత, ఎండి ఉమర్, సిహెచ్ సతీష్ అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొంటూ అనేక పతకాలను సాధించారు.

ఆంధ్రజ్యోతి: కరాటే శిక్షణతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

శ్రీనివాస్: కరాటేను 5 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు కూడా నేర్చుకోవచ్చు. కరాటే శిక్షణతో మానసికంగా, ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండొచ్చు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి ఒత్తిడినైనా ఎదుర్కొనే ధైర్యం సాహసం ఈ కరాటేతో లభిస్తాయి. ప్రత్యేకంగా బాలికలు, మహిళలకు ఆకాతాయిల నుంచి తమను తాము రక్షిచుకునే క్రీడగా కరాటే ఉపయోగపడుతుంది.

ఆంధ్రజ్యోతి:సీఎస్‌కేఐ జాతీయ అకాడమీ ఉద్దేశ్యం ఏమిటి?

శ్రీనివాస్: 2020, 2024 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని క్రీడాకారులను ఒలంపిక్స్‌కు ఎంపిక చేసే ఉద్దేశ్యంతో సీఎస్‌కెఐ అకాడమీని జిల్లాకు తీసుకు వచ్చాము. సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా, అంతర్జాతీయ స్థాయి కోచ్‌గా ఎంపిక చేసిన 36 మంది క్రీడాకారులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిక్షణ అందిస్తున్నాం. సీఎస్‌కేఐ అకాడమీ నుంచి క్రీడాకారులు 15 దేశాల్లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

శ్రీనివాస్: నేను చిన్నతనం నుంచి కరాటే క్రీడాకారుడిగా ఎదిగాను. అనేక జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నాను. కరాటేపై మక్కువతో కరాటే మాస్టర్‌గా కొనసాగుతున్నాను. 17 సంవత్సరాలుగా కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా మార్షల్ ఆర్ట్స్ అకాడమిని స్థాపించి వందల మంది కరాటే క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నాను. ఇప్పటి వరకు 67 మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాను. ప్రస్తుతం సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా కొనసాగుతున్నాను.

ఖేల్

అథ్లెటిక్స్‌కు... మహర్దశ



సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్

● అంబేద్కర్ స్టేడియంలో రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్
● ఖేలో ఇండియా పథకం కింద మంజూరు
● అంబేద్కర్ స్టేడియంలో ఏడాదిలోగా నిర్మాణం



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్‌కు మహర్దశ పట్టనుంది. జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు తమ సత్తాను చాటునున్నారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ కృషి ఫలితంగా జిల్లాకు సింథటిక్ ట్రాక్ మంజూరయ్యింది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సింథటిక్ ట్రాక్‌ను కేంద్రప్రభుత్వం ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఖేలో ఇండియా స్కీం కింద కరీంనగర్‌కు మంజూరు చేసింది. ఇక జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కూడా అంబేద్కర్ స్టేడియం వేదిక కానుంది. దీంతో జిల్లా క్రీడాధికారులు, క్రీడాకారులు తమ హర్షాన్ని ప్రకటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ గచ్చిబౌళి తర్వాత కరీంనగర్ సింథటిక్ ట్రాక్ కలిగిన జిల్లా రెండో స్థానంలో నిలువనుంది.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మించనుండడంతో జిల్లా క్రీడాకారులతో పాటు, ప్రాంతీయ క్రీడా పాఠశాల్లో శిక్షణ పొందుతున్న దాదాపు 250 మంది క్రీడాకారులు ఈ ట్రాక్‌తో ప్రయోజనం పొందనున్నారు. జిల్లాలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుతో అనేక మంది క్రీడాకారులు ఇక నుంచి అంతర్జాతీయ స్థాయి శిక్షణను పొందే అవకాశం ఉంది. ఈ ట్రాక్‌పై శిక్షణ పొందే క్రీడాకారులకు కీళ్ల నొప్పులు, మడిమనొప్పులు, జాయింట్ నొప్పులు రావు. దీంతో క్రీడాకారులు అనేక నైపుణ్యాల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. జిల్లాలోని అనేక మంది క్రీడాధికారులు, క్రీడాకారులు సింథటిక్ ట్రాక్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని నిధులు వెచ్చిస్తాం

● ఎంపీ బి వినోద్ కుమార్



జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ స్టేడియంలో 7 కోట్ల రూపాయల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మిస్తున్నాం. హైదరాబాద్ గచ్చిబౌలి తర్వాత కరీంనగర్‌లోనే ఈ సింథటిక్ ట్రాక్‌ను నిర్మించడం ఆనందంగా ఉంది. ఈ ట్రాక్‌తో జిల్లా క్రీడాకా రులు అథ్లెటిక్స్‌లో పోటీలకు ఎంపి కయ్యే అవకాశం ఉంది. జిల్లాలో క్రీడల అభివృద్ధి మరిన్ని నిధులను తెప్పిం చేందుకు కృషి చేస్తాం.

క్రీడాకారులకు గొప్ప అవకాశం

● నందెల్లి మహిపాల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి



జిల్లాలో ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఏడు కోట్ల రూపాయలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ని ర్మించడం హర్షించదగ్గ విషయం. ఈ ట్రాక్ నిర్మాణంతో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటేందుకు అవకాశం వచ్చింది. గచ్చిబౌలి తర్వాత సింథటిక్ ట్రాక్‌ను జిల్లా కేంద్రానికి మంజూరు చేయించడం అభినందనీయం. ఇది క్రీడాకారులకు గొప్ప అవకాశం. కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్‌నే అనేక మంది క్రీడాకారుల కళ.

నూతన క్రీడాకారులకు సువర్ణావకాశం..

● సర్దార్ బిషన్‌సింగ్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్ నిర్మాణం నూతన క్రీడాకారులకు సువర్ణ అవకాశం. ఈ ట్రాక్‌పై అత్యుత్తమ శిక్షణను పొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగవచ్చు. మాకు సరైన ట్రాక్, శిక్షణ లేకపోవడంతో జాతీయ క్రీడాకారులు గానే మిగిలిపోయాం. ఈ సింథటిక్ ట్రాక్‌తో జిల్లా క్రీడారంగం పేరు జాతీయ స్థాయిలో నిలవనుంది.

జిల్లా క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికెదగాలి...

● జి స్వర్ణ, ఎఎస్ఐ జాతీయ క్రీడాకారిణి



కరీంనగర్‌కు సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌ను మంజూరు చేయించిన ఎంపీ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు. ఈ ట్రాక్‌పై జిల్లా క్రీడాకారులు సాధన చేసి ఒలింపిక్ స్థాయికి ఎదగాలి. జిల్లా క్రీడా పతకాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగుర వేయాలి. అథ్లెటిక్స్‌లో ఉత్తమ శిక్షణనందించేందుకు కోచ్‌లను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు
4:30 గంటలకు సుప్రభాతం
5 గంటలకు పూజ కార్యక్రమాలు
6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన
7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.
మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు
● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం
సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి



లఘు దర్శనం
రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

3 ఆర్స్‌కే కాదు...ఆటలకూ సమయమివ్వాలి

● ఎస్ రమేశ్, పీఈటీ జిల్లా పెటా సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను చదవడం, రాయడం, అవగాహన కల్పించడం అనే మూడు అంశాల్లో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దడం కోసం చివరి 3 పీరియడ్‌లను 3 ఆర్స్‌కు కేటాయించారు. మొత్తం 60 పని దినాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టైంటేబుల్‌ను సిద్ధం చేశారు. దీంతో ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలకు, క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఈ 3 ఆర్స్‌తో ఈ సంవత్సరం ఇక ఆటలకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు 3 ఆర్స్‌తోపాటు ఆటలూ ముఖ్యమే. అందుకు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలి. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడ పరికరాలను కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులను నేరుగా పాఠశాలలకు పంపించాలి.జిల్లాలోని అనేకఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులనుప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల, జోన్, జిల్లా స్థాయిల్లో నిర్వహించాలి.ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించాలి.



ఉద్యోగి వాయిస్

జిల్లాకు వైద్య కళాశాల మంజూరు చేయాలి

- త్వరలో పార్టీలకతీతంగా నాయకులతో సమావేశం
- టీడీపీ జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు

జగిత్యాల టౌన్ : భౌగోళికంగా, జనాభాపరంగా జగిత్యాల జిల్లా విస్తరించిందని ఈ ప్రాంతంలో ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు అన్నారు. మంగళవారం జగిత్యాలలో టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి మూడు మున్సిపాలిటీలతో పాటు 18మండలాలు ఉన్నాయని నిత్యం అదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమురంభీం జిల్లాల ప్రజలు జిల్లా కేంద్రానికి రాకపోకలు సాగిస్తుంటారని పేర్కొన్నారు. జగిత్యాల ప్రాంతానికి ఎంతో చారిత్రక చరిత్ర ఉందని వెంటనే ఈ ప్రాంతంలో వైద్యకళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై పార్టీలకు అతీతంగా జగిత్యాలలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి దగ్గరుండి నడిపించాలన్నారు. అవసరం అయితే టీడీపీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని పేర్కొన్నారు. 80వేల పుస్తకాలు చదివిన ముఖ్యమంత్రి 80 పేజీలున్న జీఎస్‌టీని ఎందుకు పూర్తిగా చదవలేదో ఆయనకే తెలుసన్నారు. రాష్ట్రమంత్రి జీఎస్‌టీ కౌన్సిల్‌లో మెంబర్‌గా ఉన్నారని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్‌లో తీసుకోనున్న అంశాలపై ప్రజల అభిప్రాయంతో ప్రభుత్వం మద్దతు తెలుపాలని కోరారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న మాట్లాడుతూ జీఎస్‌టీకి మొట్టమొదటగా తెలంగాణ ప్రభుత్వమే మద్దతు తెలిపి ఇప్పుడు తీవ్రస్థాయిలో విరుచుకపడటంతో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బాలె శంకర్, పడిగెల గంగారెడ్డి, నవ్వోతు రవీందర్, వనమాల నిరంజన్, దయాల మల్లారెడ్డి, మగ్గిడి గంగాధర్, బొమ్మకంటి ప్రమోద్, అనంతుల గంగారెడ్డి, ఎలేటి సురేందర్ రెడ్డి, అనంతుల స్వామి, బోరగల్ల శంకర్, అజ్గర్‌ఖాన్ పాల్గొన్నారు.

హరితహారం పనులపై కలెక్టర్ ఆగ్రహం

కోరుట్ల రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహారం పనుల్లో క్షేత్రస్థాయి ఉద్యోగుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని ఒకదశలో ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగుల వివరణ విన్న అనంతరం షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామ శివారులోని మల్లన్న గుట్ట వద్ద హరితహారం పనులను మంగళవారం కలెక్టర్ డాక్టర్ శరత్, డీఆర్‌డీఏ పీడీ అరుణశ్రీలు వచ్చారు. మొక్కలు నాటే కార్యక్రమం, మొక్కల సంరక్షణ కార్యక్రమా లను పరిశీలించారు. ఈ సందర్భంగా గుట్ట శివారులోని పలు ప్రాంతాల్లో గతంలో నాటిన మొక్కలకు నీరు పోశారు. అనం తరం గుట్ట పరివాహక ప్రాంతాల్లో పర్యటించి మొక్కల పరిస్థితిని పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మించిన ఫాంపాండ్‌లను పరిశీలించారు. పలు మొక్కలకు నీరు అందడం లేదని గ్రహించిన కలెక్టర్ శరత్ స్థానిక అధికారులు, ఉద్యోగుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులుగా పేర్కొంటు గ్రామ ఈఓ భాస్కరచారీ, అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ధారాసింగ్‌లను సస్పెండ్ చేస్తున్నట్లు ఒక దశలో ప్రకటిం చారు. కాగా వారు ఇచ్చిన వివరణను విన్న కలెక్టర్ శరత్ సస్పెండ్‌ను తాత్కలికంగా నిలిపివేసి షోకాజ్ నోటీసులను జారీ చేయాలని ఆదేశించారు. హరి తహారం జిల్లా కో ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్న కోరు ట్ల ఎంపీడీఓ గంగుల సంతోష్‌ను సున్నితంగా మం దలించారు. అదేవిధంగా ఈజీఎస్ ఫాంపాండ్ నిర్మాణాలకు అనుకూలమైన స్థలం ఉన్నప్పటికీ స్థల ఎంపికలో నిర్లక్ష్యం వహించారని ఏపీడీ దొంతుల సుందరవరద రాజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే ప్రాంతాన్ని వచ్చే వారం రోజుల తదుపరి మరోమారు పరిశీలి స్తానని, మార్పు రాకుంటే కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలా పనిచేయాలన్నారు.



అయిలాపూర్ శివారులో మొక్కలు పరిశీలిస్తున్న కలెక్టర్



ఫామ్‌పాండ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

ఆలయంలో కలెక్టర్ పూజలు

మండలంలోని అయిలాపూర్ శివారుకు వచ్చిన జిల్లా కలెక్టర్ శరత్‌ను స్థానిక నేతలు అనంతపద్మనాబ స్వామి ఆలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు చేశారు. కలెక్టర్ శరత్‌ను పలువురు నాయకులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ అరుణ శ్రీ, ఎంపీడీఓ సంతోష్, తహసీల్దార్ సత్యనారాయణ, ఏపీడీ సుందరవరదరాజన్, పలువురు గ్రామస్థాయి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి కౌన్సెలింగ్

జగిత్యాల టౌన్ : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జగిత్యాల గిరిజన సంక్షేమ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్, పెద్దపెల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలోని అర్హతగల విద్యార్థులు ఈ నెల 10న ఉదయం 9గంటల నుంచి కౌన్సెలింగ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శ్వేత హోటల్ పక్కన ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఇదివరకే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు, దరఖాస్తు చేసుకోని వారు ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 9490864547 నెంబర్‌లో సంప్రదించాలన్నారు. కళాశాలలో బీఎస్సీ ఎంపీసీ, బీఎస్సీ ఎంపీసీఎస్, బీఎస్సీ బీజడ్సీ, బీఎస్సీ మైక్రో బీజడ్సీ, బీకాం, బీకాం కంప్యూటర్, బీఏ హెచ్‌ఈపీ, బీఏ హెచ్‌పీజీ కోర్సులలో ప్రవేశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం : డీఈవో



విద్యార్థికి సహాయం అందజేస్తున్న డీఈవో, ఉపాధ్యాయులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : స్వచ్ఛంద సంస్థలు పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని జిల్లా విద్యాధికాంరి వెంకటేశ్వర్లు అన్నారు. వెల్గటూర్ మండలం ఎండపెల్లి గ్రామానికి చెందిన పోడేటి అర్చన అనే విద్యార్థిని ఇంజనీరింగ్ చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ధర్మపురికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శీలం వాసు అశ్వర్థ ఛారిటీ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు కళాశాల, హాస్టల్ ఫీజు చెల్లించేందుకు రూ.41 వేల చెక్కును డీఈవో వెంకటేశ్వర్లు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఛారిటీ నిర్వాహకులను డీఈవో అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎంఈవో చంద్రయ్య, ఉపాధ్యాయులు గణేష్, లక్ష్మీరాజం, మూర్తి, అయిల్నేని నరేందర్‌రావు, భోనగిరి దేవయ్య, ఆనంద్ రావు పాల్గొన్నారు.

రక్తకణాలు తగ్గిపోయి ఒకరి మృతి

గొల్లపల్లి : గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో పందిరి మల్లయ్య (40) అనే వ్యక్తి రక్తకణాలు తగ్గిపోయి మంగళవారం మృతి చెందాడు. మూడు రోజులుగా తీవ్ర ఆనారోగ్యంతో బాధపడుతున్న మల్లయ్య జగిత్యాలలో ఓ ప్రైవేట్ అసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. రక్తకణాలు పడిపోయాయని అసుపత్రిలో ఆడ్మిట్ కావాలని వైద్యులు సూచించారు. మల్లయ్య ఇంటికి రావడంతో పరిస్థితి విషమించి మూడు రోజుల అనంతరం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు వైద్య శిబిరం : జిల్లా ఉప వైద్యాధికారి డా. ముస్కు జైపాల్

జిల్లా ఉపవైద్యాధికారి డా. ముస్కు జైపాల్‌రెడ్డి బుధవారం అగ్గిమల్లలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్థుల నుంచి రక్త నమూనాలను సేకరించటం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోర్టు ఆదేశాలతో నలుగురిపై కేసు

మల్యాల : జగిత్యాల కోర్టు ఆదేశాలలతో మండలంలోని ముత్యంపేటకు చెందిన నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నీలం రవి తెలిపారు. జగిత్యాలకు చెందిన సామ రాఘవేందర్‌కు కొండగట్టులో కొంత భూమి ఉంది. ఆ భూమిలోకి లింగయ్య, మల్లయ్య, మనోజ్, లత అనేవారు జనవరి 3న అక్రమంగా ప్రవేశించినట్లు రాఘవేందర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. కోర్టు ఆదేశాలతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే కఠిన చర్యలు

పెగడపల్లి: గొల్ల, కుర్మలకు ప్రభుత్వం సబ్సిడీపై అందించిన గొర్రెలలో ఒక్కటి విక్రయించినా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ లెంకల లక్ష్మారెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ రావులు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్, ఎంపీడీవోలు దోమలకుంట, నామాపూర్ గ్రామాలకు వెళ్లి సబ్సిడీపై సరఫరా చేసిన గొర్రెలను పరిశీలించారు. కార్యక్రమంలోదోమలకుంట సర్పంచ్ బండారి మణెమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నా రు.


మాట్లాడుతున్న అధికారులు

తగ్గిన వరిసాగు-పెరిగిన పత్తి పంట

కొడిమ్యాల: మండలంలో గత సంవత్సరం కన్న ఈ ఏ డు పంటల సాగు గణనీయంగా తగ్గింది. కొడిమ్యాల, చింతల్లపల్లి, హిమ్మతురావుపేట తిర్మాలాపూర్, పోతారం నాచు పెల్లి, డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామాల్లో వరి నారుకు కూడా నీ రు సరిపోదని ఆందోళన చెందుతున్నారు. ఆరు తడి పంటలపై మోజు చూపిన రైతులు ఈ సారి పత్తి పంటను గతంలో కన్న సుమారు 1,900 ఎకరాల్లో అధికంగా పత్తిని వేశారు .పత్తి గత సంవత్సరం 10వేల 255 ఎకరాల్లో పండించగా ఈ ఏడు 12వేల 159 ఎకరాల్లో వేసారు. 2016-17 ఖరీఫ్‌లో 2,100 ఎకరాలలో వరి వేయగా ఈ ఖరీఫ్‌లో 461 ఎకరాలు వేసారు. మొక్కజొన్న గత సంవత్సరం 146 ఎకరాలు పండించగా ఈ సంవత్సరం 96 ఎకరాలు మాత్రమే వే సారు. వేసిన దానిలో 50 శాతం వరకు ఇప్పటికే ఎండిపోతున్నట్లు రైతు లు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం కంది పంట 62 ఎకరాలు వేయగా ఈ ఏడు 39 ఎకరాలు వేసారు. పసుపు 51 ఎకరాల్లో వేయగా ఈ సంవత్సరం 31 ఎకరాల్లో వేసారు. గత సంవత్సరం కూరగాయలు 400 ఎకరాల్లో పండించగా ఈ సంవత్సరం కేవలం 90 ఎకరాల్లో వేసారు.


తిప్పయ్యపల్లిలో వరి పొలం


రామకిష్టాపూర్‌లో వేసిన పత్తి

పెగడపల్లిలో రెవెన్యూ సదస్సు

పెగడపల్లి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ రికార్డులలో తప్పుల సవరణకై సదస్సు నిర్వహించి రికార్డులు సరిచేశారు. సదస్సులో తహ సీల్దార్ లక్ష్మారెడ్డి, సర్పంచ్ రాజు, వైస్ ఎంపీపీ కరుణాకర్, ఎంఆర్ఐ, వీఆర్‌వో పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్ల పట్టివేత

కొడిమ్యాల: చెప్యాల క్రాస్ రోడ్ వద్ద గల దుకాణంలో మంగళవారం రాత్రి 1,030 రూపాయల విలువ గల 260 సాగర్, 25 గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. దుకాణం యజమాని గట్ల శంకర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నృసింహుడి సన్నిధిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పూజలు

ధర్మపురి: శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జోనల్ ఇన్‌ఛార్జ్ దుగ్యాల ప్రదీప్‌కుమార్ మంగళవారం సందర్శించారు. దేవస్థానం చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి ఆయనకు స్వామి శేష వస్త్రం కప్పి, ప్రసాదాలు బహూకరించారు.

బహిరంగసభకు తరలిరావాలి

పెగడపల్లి : 10న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే బహిరంగసభకు ఇంటికొక రైతు తరలిరావాలని ఎంపీపీ కాశెట్టి సత్తయ్య, నాయకులు గజ్జెల స్వామిలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి అధ్యక్షతన మంగళవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కరుణాకర్ రావు, మార్కెట్ చైర్మన్ రాజేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ లక్ష్మినారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మినారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు రాజు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రావు, ఆనంద్, అర్జున్ రెడ్డి, శ్రీనివాస్, ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

నాయకుల పరామర్శ

గొల్లపల్లి : టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి భార్గవ రామ్ తండ్రి భీమయ్య ఇటీవల ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను జిల్లా అధ్యక్షుడు సాగర్‌రావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాల్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, ఉపాధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు తిరుపతి, భూమయ్య, నాయకులుస్వామి, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

మల్యాలలో..

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను ఆసుపత్రిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ తైదల శ్రీలత, ఎంపీటీసీ దూస వెంకన్న పరామర్శించారు.

ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్డీవో

గొల్లపల్లి : వెంగళాపూర్ గ్రామంలో ప్రభుత్వ భూములను జగిత్యాల ఆర్డీవో డా. నరేందర్ మంగళవారం పరిశీలించారు. గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములను ఇప్పించాల్సిందిగా గ్రామానికి చెందిన పలువురు దళితులు గతంలో ప్రజావాణిలో చేసుకున్న దరఖాస్తు మేరకు ఆర్డీవో తహసీల్దార్ సుమచౌదరి, రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మిగులు భూములను పరిశీలించగా సాగుకు అనువుగా లేకపోవటంతో పాటు బండరాళ్లు, అధికంగా ఉండటం వంటి పలు కారణాలరీత్యా హరిత హారం పథకం కింద మొక్కలు నాటేందుకు అనువుగా ఉందని ఆర్డీవో నరేందర్ అన్నారు. దీని పై నివేదికను తయారుచేసి జిల్లా కలెక్టర్ డా. శరత్‌కు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ రికార్డుల సర్వేను ఆర్డీవో పరిశీలించారు. ఆయన వెంట సర్వేయర్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎడ్మల మల్లారెడ్డి, టీఆర్ఎస్ నాయకుడు బలభక్తుల కిషన్, వీఆర్‌వో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.


భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో నరేందర్

పొన్నంకు మద్దతుగా ధర్నాలు, రాస్తారోకోలు

● **సీఎం దిష్టిబొమ్మ దగ్ధం**

మల్యాల : కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం ఆమరణ దీక్ష చేపట్టిన మాజీ ఎంపీ పొన్నం ప్ర భాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి, దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ మల్యాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వ్యాపార, వాణి జ్య సంస్థలను మూసివేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నెళ్ళ రాజేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శ్రీలత, జడ్పీటీసీ శోభారాణి, ఆదిరెడ్డి, ముత్యం శంకర్‌గౌడ్, దూ స వెంకన్న, పొన్నం నాగరాజుగౌడ్, కంచర్ల లక్ష్మణా చారి, మంద నాంపెల్లి గౌడ్, గడ్డం రాజేశం, శ్రీకాంత్, జ లందర్, రాయలింగం, బి.వి రమణ, ఇమామ్ పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేసినందుకు నిరసనగా మంగళవారం తిప్పయ్యపల్లి నల్లగొండ, కొడిమ్యాలలో యువజన కాంగ్రెస్ నాయకులు విద్యా సంస్థలను బం ద్ చేశారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌గౌడ్ ఆ ధ్వర్యంలో బంద్ జరిగింది. కార్యక్రమంలో చంద్రమోహ న్, గుల్షన్, శ్యాం, గవాస్కర్, సింగిల్ విండో డైరెక్టర్ మ ల్లేశం, ఉప సర్పంచ్ మల్లారెడ్డి,శేఖర్, హన్మాడ్లు, నర్స య్య, రవి, గట్టయ్య, అంజయ్య పాల్గొన్నారు.


మల్యాలలో సీఎం, దిష్టిబొమ్మ దగ్ధం

నాటిన మొక్కలను కాపాడుకోవాలి

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి

గొల్లపల్లి : తెలంగాణకు హరితహారంలో మొక్కలను నాటి వాటిని చెట్లుగా ఎదిగే వరకు కాపాడుకోవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూర్ గ్రామంలో ఆయన ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వహన్మాండ్లుతో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. సర్పంచ్ పాదం రజిత రమేష్ ఆధ్వర్యలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎల్లాల నారాయణ రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లాల రవీంధర్ రెడ్డి, ఎంపీటీసీ నాగావ్వరవి, నాయకులు పాదం రమేష్ పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న చంద్రశేఖర్ రావు

నాటిన ప్రతి మొక్కను బతికించాలి

పెగడపల్లి : హరితహారంలో నాటిన ప్రతి మొక్కను బతికించాలని ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, తహసీల్దార్ లక్ష్మారెడ్డిలు పేర్కొన్నారు. మండలంలోని నామాపూర్, మ్యాక వెంకయ్యపల్లి, నర్సింహునిపేట గ్రామాలలో మంగళ వారం మొక్కలకు నీరుపోసే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కొడిమ్యాలలో..

మంగళవారం కొడిమ్యాల రామకిష్టాపూర్, తిర్మాలాపూర్, హిమ్మతురావుపేట, చెప్యాల, పూడూర్, తిప్పయ్యపల్లి తదితర గ్రామాల్లో ట్యాంకర్లను ఏర్పాటు చేసి మొక్కలకు నీటిని అందిచారు. కొడిమ్యాల జూనియర్ కళాశాలలో ఎంపీడీవో రమేష్ ఇద్దరు కూలీలతో నీటిని పోయించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నోడల్ అధికారులు, కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యాకర్తలు పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

బుగ్గారం: మండల కేంద్రంలో మండలస్థాయి కార్యకర్తల సమావేశాన్ని పీఏసీఎస్ చైర్మన్ బాధినేని రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రాజేందర్ మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద 10న నిర్వహించే బహిరంగ సభకు కార్యకర్తలు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శరత్‌చందర్, మండల అధ్యక్షుడు సుశేందర్,ఏఎంసీ డైరెక్టర్ సత్తయ్య, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయం

ధర్మపురి: రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, జోనల్ ఇన్‌ఛార్జ్ దుగ్యాల ప్రదీప్‌కుమార్ జోస్యం చెప్పారు. మండలంలోని జైనా గ్రామంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షులు బండారి లక్ష్మణ్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రదీప్‌కుమార్ మాట్లాడారు. సమావేశంలో నియోజకవర్గ ఇంఛార్జ్ కన్నం అంజయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైకుంఠం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగారాం, బాపు, ఉపాధ్యక్షులు మల్లేశం, యువ, కిసాన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు అశోక్, రమేష్, ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు భాస్కర్, నాయకులు గుండయ్య, దేవేందర్, నరేష్, జైనా అధ్యక్షులు భాస్కర్, శంకర్, నర్సయ్య, మనోహర్, చంద్రయ్య, లచ్చన్న, లక్ష్మణ్, రవి, రాజేష్, రాజేందర్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్ నిర్మాణం చేయాలని ఎంపీకి వినతి

కొడిమ్యాల: వరంగల్-జగిత్యాల జాతీయ రహదారి నిర్మాణంలో పూడూర్‌లో రోడ్ వెడెల్పు ఒకవైపు 50 ఫీట్లు, రెండో వైపు 150 ఫీట్ల వెడెల్పుతో తమకు నష్టం కలుగ కుండా ఆదుకోవాలని తిర్మాలాపూర్ సింగిల్ విండో చైర్మెన్ పునుగోటి కృష్ణారావు, మాజీ సర్పంచ్ వెల్ముల రాంరెడ్డి, గ్రామస్తులు కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం వెంకటయ్యపల్లి నుంచి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దొంగలమర్రి బస్ స్టేజీ వరకు బైపాస్ రోడ్ నిర్మాణం చేయాలని వారు కోరారు. స్పందించిన ఎంపీ సంబంధిత అధికారులను పంపి సర్వే చేయించి బైపాస్ రోడ్‌కు చర్యలు తీసుకోవటానికి హామీ ఇచ్చారన్నారు.

కొండగట్టు ప్రధాన అర్చకుడికి డాక్టరేట్



మల్యాల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయ స్వా మి దేవస్థానం ప్రధానార్చకులు జితేంద్రప్రసాద్ డాక్టరేట్ పట్టా సా ధించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కుప్పంలో గల ద్రావి డ యూనివర్శిటీ ఒక ప్రకటనలో పేర్కొంది. 'చాత్తాద శ్రీవైష్ణవ ఆగమం ఒక పరిశీలన' అనే అంశంపై జితేంద్రప్రసాద్ జమ్మికుంటలోని డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. దీంతో ఆయన డాక్టరేట్ పటా పొందాడు. జితేంద్రప్రసాద్‌ను దేవస్థానం ఈవో అమరేందర్, చాత్తాద వైష్ణవ సంఘం జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం శ్రీనివాస్, ద్రావిడ యూనివర్శిటీ జగిత్యాల స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ అర్చకులు, సిబ్బంది అభినందించారు. డాక్టరేట్ పట్టా ను త్వరలోనే జరిగే కార్యక్రమంలో జితేంద్రప్రసాద్ అందుకోనున్నా రు.

రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజేపీ పాగా వేయాలి

ధర్మపురి: రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజేపీ పాగా వేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఊట్కూరి అశోక్‌రెడ్డి పిలుపు నిచ్చారు. కర్నెఅక్కపెల్లి కళ్యాణ మండపంలో బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశం అ టధ్యక్షులు మురళి అధ్యక్షతన మంగళవారం జరిగింది. సమావేశంలో అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నాను. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైకుంఠం, కార్యవర్గ సభ్యులు కిషన్, స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ గిరిధర్, సురేందర్, రవి, లవణ్, నరేష్, మూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమిలికొండ ఉన్నత పాఠశాలలో వృక్షాబంధన్

కొడిమ్యాల: మండలంలోని నమిలికొండ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో మంగళవారం ఎన్‌జీఎస్ విద్యార్థులు వృక్షా బందన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో విడత హరిత హారంలో పాఠశాలలో నాటిన సుమారు 50 మొక్కలకు రాఖీలను కట్టారు. పాఠశాలలోని సుమారు 300 మొక్కల రక్షణ బాధ్యతను తీసుకుంటున్నట్లుహెచ్‌ఎం పద్మజ తెలిపారు. నేషనల్ గ్రీన్‌కాంప్స్ ఇన్‌చార్జ్ అయోధ్యం, సిబ్బంది మొక్కలను దత్తత తీసుకున్నారు.

వాటరింగ్‌ను పరిశీలించిన అధికారులు

మల్యాల: హరితహారం మొక్కలకు నీరందించే వాటరింగ్ కార్యక్రమాన్ని మంగళవారం అధికారులు తాటిపెల్లి, మ్యాడంపల్లి తదితర గ్రామాల్లో పరిశీలించారు. ఈజీఎస్ ఏపీవో లోకేశ్వరి, ఈసీ మనోజ్, నోడల్ అధికారి మహేష్ తదితరులు ఉన్నారు. తాటిపల్లి గురుకులంలో వారితో పాటు ఎక్సైజ్ అధికారులు వాటరింగ్‌లో పాల్గొన్నారు.

జీఎస్టీ పై స్పష్టమైన వైఖరిని అవలంబించాలి



విలేకరులతో మాట్లాడుతున్న ప్రభాకర్

మెట్‌పల్లి: జీఎస్టీ వ్యవహారంలో టీఆర్ఎస్ స్పష్టమైన వైఖరిని అవలంభించాలని కోరుట్ల టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి సాంబారి ప్రభాకర్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో జీఎస్టీ అమలుకు కేంద్ర ప్రభుత్వం ముందుకురావడాన్ని స్వాగతించిన సీఎం కేసీఆర్ ప్రస్తుతం మాట మారుస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు కొత్తపల్లి నర్సయ్య, జుంగురి రాజుగౌడ్, పెద్దగొండ పోచయ్య, రమేశ్, జెర్రిపోతుల చందు, మార్గం లింగారెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ అలీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో వరదకాలువ పంప్ హౌజ్ నిర్మాణానికి ముంపుకు గురవుతున్న ప్రాంతాన్ని మంగళవారం మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖ్ అలీ పరిశీలించారు. పలువురు రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంప్ హౌజ్ నిర్మాణానికి స్థలాన్ని సేకరిస్తున్నామన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుగుణాకర్ రావు, డీఈ రూపల, ప్రణీత్‌రెడ్డి, సర్వేయర్ ఫణీ సంతోష్‌కుమార్, సర్పంచ్ అమ్ముల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



మొక్కలకు నీరు పోస్తున్న అధికారులు, ఉద్యోగులు

మెట్‌పల్లి టౌన్: మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మెట్‌పల్లి వ్యవసాయ శాఖ ఏఈవో రాజు అన్నారు. మంగళవారం మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో హరితహారం రక్షణ దళం ఆధ్వర్యంలో మొక్కలు నీరు పోసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతీ ఒక్కరు నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజగంగు, వీఆర్ఓ దేవయ్య, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రేఖ, శ్రీదేవి పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- మెట్‌పల్లి ఏఎంసీ చైర్మన్ బాల్క సురేశ్



మెట్‌పల్లి టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్ ఈ నెల 10న పోచంపాడులో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ బాల్క సురేశ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఏఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీరు లేక ఎండి పో తున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునర్జీవనం కల్పించడానికి ముఖ్య మంత్రి కేసీఆర్ 2000 కోట్లతో ప్రాజెక్టు ఆధునీకరణ జరపనున్నా రన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రివర్స్ పద్ధతిలో వరదకాలువ ద్వారా ఎస్సారెస్పీకి నీటిని తరలించే పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొ న్నారు. ఈ నెల పదో తేదీన పోచంపాడు వద్ద నిర్వహించనున్న సీ ఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ యువజన వి భాగం నాయకులు పన్నాల మాధవరెడ్డి మంగళవారం ఒక ప్రకట నలో కోరారు. సభకు భారీ సంఖ్యలో నాయ కులను ఎమ్మెల్యే కల్వ కుంట్ల ఆధ్వర్యలో తరలించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపా రు. సమావేశంలో టీఆర్ఎస్‌వై నాయకులు సాగర్, సురేశ్, రాము, గంగారెడ్డి, వినోద్‌రెడ్డి, సతీశ్, రమేశ్‌రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

టీఆర్ఎస్ హయాంలో కనీవినీ ఎరగని అభివృద్ధి

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్‌పల్లి: గతంలో ఎన్నడూ కనీవినీ ఎరగని విధంగా ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టీఆర్ఎస్ నియోజకవర్గ కార్యాలయంలో కోరుట్ల మండలం అయిలాపూర్, ఇతర గ్రామాలకు చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే కల్వకుంట్ల సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. నాయకులకు గులాబి కండువాలు కప్పి టీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కోట్లాది నిధులతో అనేక అభివృద్ధి పనులు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్శితులై పల్లెల్లో పలువురు నాయకులు స్వచ్ఛందంగా టీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్గం గంగాధర్‌తో పాటు పలువురు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కల్వకుంట్ల

డబుల్ బెడ్ రూమ్ పనులను పరిశీలించిన కలెక్టర్



ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

మెట్‌పల్లి: మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారులో నిర్మాణమవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న ఇళ్లను పరిశీలించారు. పనులను మరింత వేగవంతంగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుగుణాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టర్ శరత్‌కు ఘన సన్మానం

వెల్లుల్ల గ్రామ శివారులోని దసరా గుట్ట వద్దకు మంగళవారం వచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌ను పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. దసరా గుట్ట వద్ద కలెక్టర్ శరత్‌ను పలువురు నాయకులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంటి సునీత సురేశ్, జడ్పీటీసీ సభ్యురాలు మారు విమల, నాయకులు మారు సాయిరెడ్డి, గురిజెల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొన్నం దీక్ష భగ్నాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన

- జాతీయ రహదారిపై అరగంటపాట రాస్తారోకో

మెట్‌పల్లి: ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన చేపట్టిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను కరీంనగర్‌లో భగ్నం చేయడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. జాతీయ రహదారిపై సుమారు అరగంట పాటు రాస్తారోకో, ధర్నా చేశా రు. ఆందోళనతో జాతీయ రహదారికిరువైపుల వాహనాలు నిలిచిపో వడంతో పోలీసులు జోక్యం చేసుకొని రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్, నాయకులు యామ రాజయ్య, ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్, అబ్దుల్ హఫీజ్, వెల్మల రాంబాబు, ఎండీ రైసోద్దిన్, బర్ల వంశీ, కోట అనిల్ కుమార్, బోత్కూరి రాజేందర్, వాల్గొట్ మహేశ్, పెంట ప్రణయ్, హర్ష, షకీల్, నరేందర్, కిషోర్, సాయికుమార్, షరీఫోద్దిన్ పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎన్‌డీఎస్ఎల్‌ను సర్కారు టేకోవర్ చేసుకోవాలి



రిలే నిరాహారదీక్ష చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెట్‌పల్లి: బోధన్, ముత్యంపేట, ముంబోజిపల్లి ఎన్‌డీఎస్ఎల్ కర్మాగారాలను ప్రభుత్వం వెంటనే టేకోవర్ చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం 193వ రోజు పట్టణంలో కాంగ్రెస్ రిలే నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు కొమ్ముల రాజారెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు యాదవ్, యామ రాజయ్య, అందె గంగాధర్, ఎండీ రైసోద్దిన్, బత్తుల ప్రసాద్, వెల్మల రాంబాబు, బర్ల వంశీ, వాల్గొట్ మహేశ్, పెంట ప్రణయ్, హర్ష, షకీల్, నరేందర్, రాకేశ్, కిషోర్, సాయికుమార్, శ్రీనివాస్, శ్రావణ్, సాయి, రాజేశ్, రాజేశ్, దీపక్, షరిఫోద్దిన్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

● కేసీఆర్‌కు ఆర్యవైశ్యుల లేఖలు

మెట్‌పల్లి: రాష్ట్రంలో ప్రత్యేక ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మంగళవారం పలువురు మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘ నాయకులు, యువజనులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, వాసవిక్లబ్, స్నేహాలయ ఫ్రెండ్స్ అసొసియేషన్, నాగస్పందన స్వచ్ఛందసంస్థ సభ్యులు లేఖలు రాశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌కు వేయి కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మాడిశెట్టి ప్రభాకర్, స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, నాయకులు ఎలగందుల అజయ్, బండారి శివకుమార్, పుల్లూరి నవీన్ కుమార్, ఆర్యవైశ్యసంఘ నాయకులు, వాసవిక్లబ్, స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్, నాగస్పందన సంస్థ సభ్యులు పాల్గొన్నా రు.

మాజీ సర్పంచ్‌ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

మల్లాపూర్: మాజీ సర్పంచ్‌ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాజీ సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య అన్నారు. మంగళవారం మల్లాపూర్‌లో మాజీ సర్పంచ్‌ల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్‌లకు నెలకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, మూడు ఎకరాల స్థలాన్ని, బస్ పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ రావు, గంగారాం, మల్లారెడ్డి, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఇబ్రహీంపట్నం: మండలంలోని బండ లింగపూర్ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షునిగా గోవర్ధన్, ఉపాధ్యక్షునిగా శ్రీనివాస్, కార్యదర్శిగా నరేందర్, కోశాధికారిగా గంగాధర్, సభ్యులుగా లక్ష్మినారాయణ, గంగాధర్, శ్రీనివాస్, రాధ, విష్ణు, శంకరయ్యలు ఎన్నికయినట్లు తెలిపారు.

సత్తక్కపల్లెలో సబ్సిడీ గొర్రె మృతి

ఇబ్రహీంపట్నం: మండలంలోని సత్తక్కపల్లె గ్రామంలో అధికారులు ఇటీవల పంపిణీ చేసిన సబ్సిడీ గొర్రె మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామంలోని బైకం ముత్తమ్మకు చెందిన గొర్రె ఆకస్మత్తుగా అనారోగ్యానికి గురయి మృతి చెందింది. సుమారు పక్షం రోజుల క్రితం సబ్సిడీ కింద సంబంధిత గొర్రెను అధికారులు ముత్తమ్మకు అందించారు. బాధితురాలిని సర్కారు ఆదుకోవాలని ఆర్థిక సహాయం అందించాలని సంఘం అధ్యక్షుడు బీమనవేని మహేశ్‌తో పాటు పలువురు నాయకులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

ఇబ్రహీంపట్నం: మండలంలోని కేశాపూర్ గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో బర్రె మృతి చెందింది. గ్రామంలోని బేగం గంగమల్లుకు చెందిన బర్రె ఓ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు 45 వేల నష్టం వాటిల్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు ఆర్యవైశ్యుల వనబోజనాలు

మెట్‌పల్లి టౌన్: పట్టణంలోని మహాలక్ష్మి ఆలయంలో ఈనెల 9వ తేదీన ప్రత్యేక పూజలు, సామూహిక వనబోజనాలు నిర్వహిస్తున్నామని మెట్‌పల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దొంతుల రాజుకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. శ్రావణమాసోత్సవాల్లో భాగంగా 9వ తేదీన మహాలక్ష్మి పూజలు, 10న పోచమ్మ పూజలు నిర్వహిస్తున్నామన్నారు.

మీ ప్రాంతంలో
జరిగే సభలు, సమావేశాలు
తదితర కార్యక్రమాల
వివరాలను మాకు
తెలపండి.
WhatsApp

విలేకరుల ఫోన్ నంబర్లు
జగిత్యాల స్టాఫర్,9985411284, జగిత్యాల టౌన్, 9618670108
జగిత్యాల అగ్రికల్చర్,9440231172 బీర్‌పూర్, 9394881518
జగిత్యాల రూరల్,9949111531 సారంగాపూర్, 9949323638
రాయికల్, 9440023248 మేడిపల్లి, 9849011819

బీజేవైఎం కార్యవర్గం

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు బోరె నగేష్ ఆధ్వర్యంలో బీజేవైఎం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాదాసు అజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాజేందర్, ఉపాధ్యక్షులు ఊరడి రవి, కార్యకర్తలు తోట తిరుపతి, సుంచు శేఖర్, రఘువీర్ రెడ్డి, చిన్నయ్య, సుదాకర్, గంగాధర్, హరిక్రిష్ణ, సురేష్, సతీష్, రాయమల్లు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మస్కట్‌లో పెంబట్ల వాసి మృతి

సారంగాపూర్: మండలంలోని పెంబట్లకు చెందిన మామిడి రామానుజం తొమ్మిది నెలల క్రితం ఉపాధి నిమిత్తం మస్కట్ వెళ్లాడు. గత శుక్రవారం అక్కడ పని చేస్తుండగా గుండెపోటుతో మరణించాడు. మంగళవారం మృతదేహాన్ని స్వగ్రామం పెంబట్లకు తీసుకురావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ప్రమాదకర బావులు పూడ్చివేయాలని వినతి

రాయికల్: జిల్లాలో రోడ్డుకిరువైపుల ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావులను పూడ్చివేయాలని లోక్‌సత్తా నాయకులు మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రధానరహదారులను ఆనుకొని వ్యవసాయ బావులు ఉన్నాయని, వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిపారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని, బావులను పూడ్చివేయించాలని కోరారు. లోక్‌సత్తా యువజన కన్వీనర్ చింతకుంట సాయికుమార్, నాయకులు ఉడుత రాజగంగారాం, రాజశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ కార్యాలయాన్ని ప్రారంభించిన సర్పంచ్

సారంగాపూర్: ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సేవలను అందించేందుకు మంగళవారం మండలంలోని పెంబట్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయాన్ని సర్పంచ్ గుర్నాథం లక్ష్మీమల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్థానికంగా ఉండి ప్రజలకు సేవలను అందించేందుకు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.

రెవెన్యూ గ్రామసభలు

బీర్‌పూర్: రెవెన్యూ రికార్డుల సవరణలో భాగంగా మంగళవారం మండలంలోని బీర్‌పూర్, మంగేళ గ్రామసభలు నిర్వహించారు. రికార్డులు, పాసుపుస్తకాలను పరిశీలించి లోపాలను సరిచేశారు. తహసీల్దార్ రాజేందర్, ఆర్ఐ ముక్తారలీ, వీఆర్‌వోలు సంజీవ్, నచ్చయ్య, భూమయ్య పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు జేయాలని తహసీల్దార్‌కు వినతి

మేడిపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు యూ టీఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ సెప్టెంబరు 2004 తరువాత ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించిన వారికి సీపీఎస్ విధానం గుదిబండలా మారిందన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. యుటిఎఫ్ అధ్యక్షులు మహేష్, గోవర్ధన్, రాములు, మోహన్, రాజు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

వంతెనపై పొంచి ఉన్న ప్రమాదం

- సైడ్‌వాల్ నిర్మించకపోవడంతో గ్రామస్థుల ఆందోళన
- పట్టించుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం కండ్లపల్లిలోని చెరువు కట్ట వంతెన మూలమలుపు వద్ద రక్షణ కరువైంది. వంతెనకు సైడ్‌వాల్ ఏర్పాటు చేయకపోవడంతో పరిసరగ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కండ్లపల్లి గ్రామ శివారులోని వద్ద వంతెన నిర్మించారు. ఇక్కడ మూలమలుపు ప్రమాదకరంగా మారింది. వంతెనకు చుట్టుపక్కల సైడ్‌వాల్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. కండ్లపల్లి, చెర్లపల్లి గ్రామస్థులు నిత్యం వ్యవసాయ పనుల నిమిత్తం ఇదే వంతెన నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వంతెన పై ప్రమాదకరమైన మూలమలుపు ఉండడంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు. ఇదే వంతెన నుంచి చుట్టుపక్కల గ్రామాల వారు కూడా ప్రయాణాలు సాగిస్తుంటారు. ఎలాంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి ప్రయాణం ఇబ్బందికరంగా ఉందని పేర్కొంటున్నారు. ప్రమాదవశాత్తు ప్రయాణికులు వంతెనపై నుంచి జారీ పడితే నేరుగా చెరువులో పడి ప్రాణాలు కోల్పోతారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో అభంశుభం తెలియని అమాయకులు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నిసార్లు విన్నవించినాపట్టించుకోవడం లేదని ప్రయాణికులు, గ్రామస్థులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు.


ప్రమాదకరంగా వంతెన మూలమలుపు


సైడ్‌వాల్ లేకపోవడంతో ప్రమాదకరంగా వంతెన

సైడ్‌వాల్‌లు నిర్మించాలి



-శేఖర్‌రావు, కండ్లపల్లి గ్రామస్థుడు

చెరువు వంతెన వద్ద ప్రమాదకరమైన మూలమలుపు ఉంది. వంతెనపై నుంచి ప్రయాణించేవారు భయాందోళనకు గురవుతున్నారు. వంతెనకు రెండువైపులా సైడ్‌వాల్‌లు లేవు. దీంతో వాహనదారులు ప్రమాదాలభారీన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించాలి. వెంటనే సైడ్‌వాల్‌లు నిర్మించేందుకు చర్యలు చేపట్టాలి.

నాటిన మొక్కలను సంరక్షించాలి

రాయికల్: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. రాయికల్ మండల పరిషత్ కార్యాయల ఆవరణలో మంగళవారం వాటరింగ్‌డే సందర్భంగా మొక్కలకు నీరుపోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హరితహారంలో ప్రజలు భాగస్వాములైనప్పుడే పూర్థిస్థాయిలో విజయవంతమవుతుందన్నారు. మొక్కలు నాటడంతోపాటు పెరిగే వరకు వాటిని సంరక్షించాలన్నారు. ఎంపీపీ పడాల పూర్ణిమ తిరుపతి, ఎంపీడీవో శివాజీ, ఎంఈవో శ్యాంసుందరాచారి తదితరులు ఉన్నారు

జగిత్యాల రూరల్: హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో శ్రీలతరెడ్డి అన్నారు. వాటర్ డేలో భాగంగా హబ్సీ పూర్, తిమ్మాపూర్, గుత్రాజ్‌పల్లి, లక్ష్మీపూర్, పొలాస, వెల్దుర్తి, లింగంపేట, గుల్లపేట, తాటిపల్లి, హస్నాబాద్ గ్రామాల్లో మొక్కలకు నీరుపోసే కార్యక్రమం చేపట్టారు. రూరల్ డీటీ శశిధర్, ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ గంగారాం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, సర్పంచులు పాల్గొన్నారు.


మొక్కలకు నీరుపోస్తున్న డీఈవో


నీరుపోస్తున్న ఎంపీడీవో

సారంగాపూర్: మండలంలోని రేచపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రీన్‌డే నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో కాంతయ్య, ఉపాధ్యాయులు, గౌడ యువజన సంఘం అధ్యక్షులు కైరి మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో వర్షం..

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: జగిత్యాలలో మంగళవారం సాయంత్రం ఓ మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచే చిరుజల్లులు పడ్డాయి. సాయంత్రం అరగంట పాటు భారీ వర్షం కురిసింది. ఆకాశం పూర్తిగా మేఘావృతమై ఉంది. చల్లబడిన వాతావరణంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. పట్టణంలోని టవర్ సర్కిల్, విద్యానగర్, పోచమ్మవాడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రానున్న ఐదు రోజుల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, 4-9 మి.మీ. వర్షం కురిసే అవకాశం ఉందని పొలాస పరిశోధనా క్షేత్రం శాస్త్రవేత్తలు తెలిపారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31-32 డిగ్రీల సెల్సియస్ వద్ద, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 24 డిగ్రీల సెల్సియస్ వద్ద నమోదవుతాయన్నారు. గాలిలో తేమ ఉదయం 82-91 శాతం, మధ్యాహ్నం 64-69 శాతం ఉంటుందన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతన్న ప్రదీప్ కుమార్

మేడిపల్లి: బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి దుగ్యల ప్రదీప్‌కుమార్ అన్నారు. మేడిపల్లిలో మంగళవారం మండలస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. వేములవాడ ఇన్‌చార్జి ఆది శ్రీనివాస్ మాట్లడుతూ సూరమ్మ చెరువు పనులు ప్రారంభించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు బుధవారం నుంచి మేడిపల్లిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర నాయకులు మధుకర్, నారాయణరెడ్డి, లింగారెడ్డి, జ లపతిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు


విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యురాలు

రాయికల్:మండలంలోని రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులుకు రాయికల్ ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు రేవతి వైదయ్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భీమలింగం, రవీంధర్ రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ రవి, ఉపాధ్యాయులు వేల్పుల స్వామి, దాసరికృష్ణహరి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎల్.రమణ వివాహ వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

జగిత్యాల టౌన్: టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ-సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని మంగళవారం టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ నివాసంలో జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహంకాళి రాజన్న, బాలె శంకర్, పడిగెల గంగారెడ్డి, నవ్వోతు రవీందర్, వనమాల నిరంజన్, దయాల మల్లారెడ్డి, మగ్గిడి గంగాధర్, బొమ్మకంటి ప్రమోద్, అనంతుల గంగారెడ్డి,సురేందర్ రెడ్డి, అనంతుల స్వామి, శంకర్, అజ్గర్ ఖాన్, మారుతి పాల్గొన్నారు.

పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

కోరుట్ల రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు ఆందోళన చేసి తహసీల్ధార్ సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు భూమేశ్వర్, ప్రసాద్, రాజేశ్వర్ రెడ్డి, శశికుమార్ పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి

- సబ్ కలెక్టర్ అలీ

కథలాపూర్: హరితహారం కార్యక్రమంలో మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ అన్నారు. మంగళవారం మండలంలోని పోసానిపేట గ్రామంలో గ్రీన్ డే సందర్బంగా హరితహారం పనులను పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రాన్ని, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారుర. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, నాయకులు ఎంజీ రెడ్డి, తహసీల్ధార్ మధు, ఏపీవో రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: కోరుట్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు 'హిరోషిమా, నాగసాకిలపై అనుబాంబు' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్‌క్లబ్ నిర్వాహకులు బహుమతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ అడ్వయిజర్ డాక్టర్ దిలీప్‌రావు, కార్యదర్శి ధనుంజయ్, కోశాధికారి భూంరెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ అల్లాడి ప్రవీణ్, ఆర్‌సీ గుంటుక ప్రకాశ్, జెడ్‌సీ చాప కిశోర్, ఆడెపు మధు, స్వరాజ్, పోతని ప్రవీణ్, గుం టుక సురేశ్, రఘునందర్, గుణాకర్, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.


బీజేవైఎం పట్టణ కార్యవర్గ నియామకం

మెట్‌పల్లి టౌన్: బీజేవైయం పట్టణ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా బొడ్ల నరేశ్, రాజశేఖర్, నాగుల రాజేశ్, ప్రధాన కార్యదర్శిగా రమేశ్ యాదవ్, కార్యదర్శులుగా వెంకటేశ్, అశ్విన్ గౌడ్, రవీశ్వర్, భరత్, రవి, ఆనంద్, సహాయ కార్యదర్శిగా వన్నెల శ్రీనివాస్, కోశాధికారిగా అరవింద్ గౌడ్, సభ్యులుగా శ్రీకాంత్, సాయి, నవీన్‌లు ఎన్నికయినట్లు తెలిపారు.

బడీడు పిల్లలను బడిలోకి చేర్పించాలి

కోరుట్లరూరల్: గుమ్లాపూర్ గ్రామంలో మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలోకి చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యురాలు వసంత, అంగన్‌వాడి టీచర్లు విజయ, జల, వీసీవో సునిత, స్వప్న, గంగు, ఆశాకార్యకర్తలు పుష్ప, ప్రధానోపాధ్యాయులు రమేశ్, శ్రీవాణి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులు పారాహుషార్..!!



పడిపోవడానికి సిద్ధంగా ఉన్న ఎండిన చెట్టు

కోరుట్ల: పట్టణంలోని కోరుట్ల - మెట్‌పల్లి జాతీయ రహదారిలో పశు వైద్య కళాశాల ప్రాంతాన ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా మారింది. పూర్తి స్థాయిలో చెట్టు ఎండిపోయి ఉండడంతో ఎప్పుడు కూలిపోతుందోనని వాహన చోదకులు, బాటసారులు భయాందోళనకు గురవు తున్నారు. అధికారులు స్పందించి ఎండిన చెట్టును తొలగించాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

అడవుల్లో వెదురు పెంపకంపై దృష్టి

కథలాపూర్: సామాజిక అడవుల పెంపకం హరితవనాల విస్తీర్ణంలో భాగంగా వెదురు పెంపకానికి ప్రాధాన్యతమిస్తున్నట్లు కోరుట్ల ఫారెస్టు రేంజ్ అధికారి రాజేశ్వర్‌రావు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పోతారం, కలికోట అడవులను పరిశీలించారు. హరితహారంలో భాగంగా నాలుగు సెక్షన్ల కింద ఉన్న 13 బీట్లలో 44 వేల మొక్కలు పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. అడవుల నరికివేతను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా బీట్ అధికారులు ఆంజనేయ చారి, సరోజన, వాచర్లు గంగారాం, రవి, ఆలయ కమిటీ చైర్మన్ సిరికొండ రాజేందర్‌లు ఉన్నారు.

చౌరస్తాల అభివృద్ధిపై పట్టింపేది ?

● పట్టించుకోని ఆర్అండ్‌బీ, మున్సిపల్ అధికారులు ● నిరుత్సాహంలో స్థానికులు, వాహన చోదకులు ● నేటికీ నియామకం కాని ట్రాఫిక్ పోలీస్

కోరుట్ల: పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో చౌరస్తాల అభివృద్ధి జరగడం లేదు. సుమారు యేడాది క్రితం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన కూడళ్లతో పాటు పలు ప్రాంతాల్లో చౌరస్తాలను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. అయితే సంబంధిత పనులను ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, జిల్లా పరిషత్ అధికారులు పట్టించుకోకపోవడంతో అభివృద్ధిలో జాప్యం జరుగుతోందన్న విమర్శలున్నాయి. ట్రాఫిక్ పోలీస్ నియామకం కలగానే మిగులుతోంది.

పట్టణం గుం డా వెళుతున్న జాతీయ రహదారిపై గల అంబేద్కర్ చౌరస్తా, కార్గిల్ చౌరస్తా, నంది చౌరస్తాలను నేషనల్ హైవే అధికారులు ప్రత్యేక చొరవ చూపి అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. అదే విధంగా పట్టణంలో ఆర్ అండ్‌బీ రహదారి, కల్లూరు, అయిలాపూర్, వేములవాడ రహదారులపై ఉన్న చౌరస్తాల్లో కాలనీలకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించాల్సి ఉంది. పట్టణంలో మున్సిపల్ అధికారులు ప్రధాన కూడళ్ల వద్ద చౌరస్తాలను సుందరంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంది.

జాతీయ రహదారి గుండా ఉన్న సింగిల్ డివై డర్లను తొలగించి రోడ్ వైడింగ్ చేస్తూ డబుల్ డివైడర్ల ఏర్పాటు కోసం సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. కానీ అభివృద్ధి పనులను వేగవంతంగా నిర్వహించకపోవడంతో చౌరస్తాల అభివృద్ధి జరగడం లేదు. మున్సిపల్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఐబీ రోడ్డు ప్రాంతాల్లో చౌరస్తాల అభివృద్ధికి నిధులను కేటాయించకపోవడంతో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చౌరస్తాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.



అభివృద్ధికి నోచుకోని అయిలాపూర్ చౌరస్తా

పత్తాలేని ట్రాఫిక్ పోలీస్ నియామకం...



వెంకటేశ్వర దేవాలయం వద్ద గల చౌరస్తా

పట్టణంలో ట్రాఫిక్ పోలీసును నియామకం చేయాలని కొన్నేళ్లుగా ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంలో పలు విమర్శలకు తావిస్తోంది. రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ కారణంగా ప్రజలు, వాహన చోదకులు, బాటసారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పలు సందర్భాల్లో ట్రాఫిక్ పోలీసును నియమించాలని ప్రతిపాదనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి ట్రాఫిక్ పోలీసును నియామకం చేయాలని పలువురు కోరుతున్నారు.

చౌరస్తా అభివృద్ధికి నిధులను వెచ్చించాలి...


- మంచాల జగన్, ఆర్యవైశ్య సంఘ నాయకులు,



పట్టణంలోని పలు ప్రధాన ప్రాంతాల్లో చౌరస్తాను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక నిధులను వెచ్చించాలి. గత యేడాది క్రితం పనులను ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి చౌరస్తా అభివృద్ధి పనులను ప్రారంభించాలి.

అవసరమైన ప్రాంతాల్లో చౌరస్తాలను అభివృద్ధి చేయాలి...

- రేగుల భూమానందం, గ్రంథాలయ కమిటీ నాయకులు,



పట్టణంలో అవసరమైన ప్రాంతాల్లో చౌరస్తాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ స్థానిక అధికారులు నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. పట్టణంలో సరైన చౌరస్తాలను అభివృద్ధి చేయకపోవడంతో కొంతమేర ఇబ్బందులు వస్తున్నాయి.

హామీలను నెరవేర్చడంలో సర్కారు విఫలం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కోరుట్ల: హామీలను నెరవేర్చడంలో టీఆర్ఎస్ సర్కారు విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎగ్యారపు మురళీ, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ఏఆర్ అక్బర్‌లు విమర్శించారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనను జారీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. కరీంనగర్‌లో మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ చేపట్టి అమరణ నిరాహార దీక్షను ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వం అడ్డుకుందని ఆరోపించారు. అరెస్టులతో కాంగ్రెస్‌ను అడ్డుకోలేరని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుండడం సరికాదని పేర్కొన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాంగ్రెస్ ఆందోళనలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ బీసీ సెల్ కన్వీనర్ కలాల భూమసాయన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటుకం చంద్రశేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం క్రాంతి, నాయకులు దామకొండయ్య, నాయకులు బానాల శ్రీదర్, కనకుండ్ల గంగాదర్, సదుల వినయ్, గుండె విక్రమ్, అయిలాపూర్ రజాక్, మండలోజి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కోరుట్లరూరల్: మండలంలోని జోగిన్‌పల్లి గ్రామానికి చెందిన బుగ్గారం మొదటి ఎమ్మెల్యే ఏనుగు నారాయణరెడ్డి జన్మదిన వేడు కలను మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయనతో పాటు ఆయన సోదరులు, పలువురు నాయకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. బుగ్గారం నియోజకవర్గం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా ఎమ్మెల్యేగా ఎంపికై కోరుట్ల మండలంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, తదితరులు

నేడు చలో కలెక్టరేట్‌కు పాదయాత్ర

కథలాపూర్: ఈ నెల 9వ తేదీన నిర్వహించే చలో కలెక్టరేట్ పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వన్నెల రాజాగౌడ్, కాయితి నాగ రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. మేడిపల్లి మండల కేంద్రం నుంచి ఆరంభ మవుతున్న పాదయాత్రకు కథలాపూర్ రైతులు తరలి వెళ్లాలని కోరారు.

పోచంపాడ్ సభకు తరలిరండి

కథలాపూర్: ఈ నెల 10న పోచంపాడ్‌లో నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో టీఆర్ఎస్ శ్రేణులు, రైతులు తరలిరావాలని టీఆర్ఎస్ నాయకులు ఎక్బాల్, మేడిపల్లి గంగాధర్‌లు కోరారు. మంగళవారం కథలాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దీనికి గానూ పల్లెల్లోఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

కథలాపూర్: జిల్లా బీజేపీ ఓబీసీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయిన రాములు ప్రకాశ్‌కు మంగళవారం పలువురు నాయకులు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆది శ్రీనివాస్, నాయకులు లక్ష్మి నర్సయ్య, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్లరూరల్: 50 శాతం సబ్సిడీపై అందిస్తున్న ట్రాక్టర్లు, కల్టివేటర్లు, రోటోవేటర్లు, పవర్ టిల్లర్స్, సోలార్ ఫెన్సింగ్‌లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో లావణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఏవో కార్యాకార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

రాయికల్: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని అల్లీపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం తరగది గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిజిటల్ క్లాసుల తీరును పరిశీలించారు. ఎంఈవో శ్యాంసుందరాచారి ఉన్నారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి

జగిత్యాల రూరల్: పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండాలంటే నులిపురుగుల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం కల్లెడలో నులిపురుగుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. సర్పంచ్ జోగినిపల్లి మంజూల, సత్యానారాయణ రావు, ఎంపీటీసీ సువర్ణ, హెచ్ఎం రాజమౌళి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల రూరల్: పోచంపాడ్‌లో గురువారం నిర్వహించనున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పునరుజ్జీవ బహిరంగ సభ పోస్టర్‌ను టీఆర్ఎస్ జగిత్యాల నియోజకవర్గం ఇన్‌చార్జి సంజయ్ కుమార్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్, సర్పంచులు నరేష్, మహిపాల్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు దావ సురేష్, పాలెపు రాజు, ప్రభాత్‌సింగ్, సుదీర్, రాజలింగం పాల్గొన్నారు.

● **విజయవంతం చేయాలి**

నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ పోచంపాడ్ వద్ద గురువారం నిర్వహించనున్న కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని టీఆర్ఎస్ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క గంగాధర్ పిలుపునిచ్చారు. గంగాధాం, నరేం దర్, సాయి ప్రతాఫ్, మనోజ్, సిసింద్రి ఉన్నారు.

బాలల స్నేహపూర్వక గ్రామం కన్నాపూర్

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్‌ను మారీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాలల స్నేహపూర్వక గ్రామంగా ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తిరుపతి మాట్లాడుతూ బాల కార్మికులు బాల్యవివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరి, ఆశావర్కర్లు వీణ, కవిత, సుదర్శన్, రమ, సుధ, వందన, భాగ్య, నీల, సుజాత పాల్గొన్నారు.

కిషన్‌రావుపేటలో పేలుడు పదార్థాల పట్టివేత

వెల్గటూర్: మండలంలో కిషన్‌రావుపేటలో అక్రమంగా పేలుడు పదార్థాలు నిలువ చేశారనే పక్కా సమాచారంతో తహసీల్దార్ రాజేష్ మంగళవారం ఓ గదిపై దాడులు నిర్వహించి భారీగా పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. ఈ దాడిలో పేలుడుకు ఉపయోగించే 2500కిలోల 50 అమ్మోనియం బస్తాలు, 2500 జిలిటెన్‌స్టిక్స్ ఉన్న 3జిలిటెన్‌స్టిక్ పెట్టెలు లభించాయి. ఆర్డీవో నరేందర్ ఇచ్చిన ఆదేశాలతో దాడి నిర్వహించి పేలుడు పదార్థాలను పట్టుకున్నట్టు తహసీల్దార్ తెలిపారు. సదురు వ్యక్తి వెల్గటూర్ మండలంలోని కంకర క్వారీలు నిర్వహిస్తున్న యజమానులకు ఈ పేలుడు పదార్థాలను విక్రయిస్తున్నట్లు సమాచారం. పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. పంచనామా చేసి కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

ట్రాలీ బైక్ ఢీ

జగిత్యాల రూరల్: చల్‌గల్‌కు చెందిన ఐండ్ల రాజిరెడ్డి జూలై 30న జగిత్యాల నుంచి చల్‌గల్ వైపు వెళ్తుండగా అతివేగంగా వచ్చి ట్రాలీ బైక్‌ను ఢీకొనడంతో రాజిరెడ్డికి తీవ్రగా యాలయ్యాయి. ట్రాలీ అజాగ్రతగా నడప డంతో గాయపడిన రాజిరెడ్డి భార్య రాజవ్వ ఫిర్యాదుతో ట్రాలీ డ్రైవర్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎఎస్సై రాంమూర్తి తెలిపారు.

పొన్నం అరెస్టు అప్రజాస్వామికం



జగిత్యాలలో ధర్నా చేస్తున్న నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

జగిత్యాల టౌన్: ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అరెస్ట్ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండ శంకర్ అన్నారు. కరీంనగర్‌లో మెడికల్ కళాశాల సాధన కోసం ఆమరణ దీక్షకు దిగిన పొన్నం ప్రభాకర్ అరెస్ట్‌ను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం బండ శంకర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని, కరీంనగర్‌లో మెడికల్ కాలేజీని మరచి సిద్దిపేటకు కేటాయించడం అన్యాయమని అన్నారు. ఇదే సమస్యపై పొన్నం ప్రభాకర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగితే తెల్లవారు జామున అరెస్ట్ చేయడం నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. భారత ఆర్టికల్-19లో ప్రభుత్వాలపై నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మన్సూర్, కౌన్సిలర్ గాజుల రాజేందర్, ధర రమేష్‌బాబు, బింగి రవి, జీవన్ గౌడ్, చంద్రమౌళి, నేహాల్, రియాజ్, జీవన్, గౌరిశెట్టి హరీష్, నాగార్జున, కొత్తకొండ రవిగౌడ్, భైర శ్రీనివాస్ గౌడ్, వెంకటి, సమియోద్దీన్, బాబా, విజయ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అరెస్టును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం రాస్తారోకో చేశారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీని నేరవేర్చాలని నాయకులు డిమాడ్ చేశారు. శాంతి యుతంగా చేస్తున్న దీక్షను భగ్నం చేయడంపై అగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ నాయకులు మెడికల్ కళాశాల విషయమై ప్రభుత్వంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు విజయ్, దేవయ్య, లచ్చా నాయక్, గంగధర్, లక్ష్మిణ్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ రాస్తారోకో

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: పొన్నం ప్రభాకర్‌ను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ జగిత్యాలలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు బోగోజి ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు ర్యాలీ తీశారు. ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ తహసీల్ చౌరస్తా వద్ద రాస్తారోకో చేపట్టారు. పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు. రాము, రవి, రాజేష్, ప్రణయ్, అరవింద్, కిరణ్, ప్రభు, రాకేష్, రోషణ్, శ్రీను, రాజు, రామ్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్ చొరవతో పేద విద్యార్థికి టీసీ, మెమో

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: కలెక్టర్ చొరవతో పేద విద్యార్థికి టీసీ, మెమో అందింది. పట్టణంలోని స్టాండర్డ్ పాఠశాలలో ఫిరోజ్ ఫాతిమా 7వ తరగతి వరకు చదివింది. 8వ తరగతికి వెళ్లేందుకు టీసీ, ఇతర సర్టిఫికెట్లు అవసరమయ్యాయి. పాఠశాల యాజమాన్యం ఫీజు చెల్లిస్తేనే టీసీ, ఇతర సర్టిఫికెట్లు ఇస్తామని తేల్చి చెప్పారు. ఆర్థిక స్థోమత లేని ఫాతిమా తండ్రి ఎండీ అలీమొద్దీన్ డబ్బులు చెల్లించలేదు. విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త హఫీజ్ అబ్దుల్ హమీద్ అబీద్ ప్రజావాణిలో కలెక్టర్ శరత్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ సర్టిఫికెట్లు ఇప్పించాలని అక్కడే ఉన్న డీఈవోను ఆదేశించారు. జగిత్యాల ఎంఈవో నారాయణకు డీఈవో తెలుపడంతో మంగళవారం పాఠశాలకు వెళ్లి విద్యార్థికి సంబంధించిన టీసీ, ఇతర సర్టిఫికెట్లను అందజేశారు. ఫాతిమాతో పాటు తండ్రి అలీమొద్దీన్ కలెక్టర్, డీఈవోలకు కృతజ్ఞతలు తెలిపారు.



టీసీ, మెమో అందజేస్తున్న అధికారులు

మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు

రాయికల్: రాయికల్ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ లింగంగౌడ్ అన్నారు. రాయికల్ మార్కెట్ కమిటీ ఆవరణలో మంగళవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయికల్ మార్కెట్ కమిటీ భవన నిర్మాణానికి రూ.40లక్షలు అవసరమని, ఈ నిధులతో నూతన భవన నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ప్రభుత్వం మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు అందించాలని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల టీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్.సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షులు కుంట గంగరెడ్డి, సభ్యులు ఓరుగంటి మోహన్‌రావు, కాయితి సంజీవ్, జీవన్‌రెడ్డి, గణేష్, నర్సరెడ్డి, మల్లేశం, కార్యదర్శి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో యువకుల చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్: జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మండలం చల్‌గల్‌కు చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు పార్టీలో చేరారు. పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్ కుమార్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిపై ఆకర్షితులై పెద్ద ఎత్తున యువకులు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్, నాయకులు పాలెపు రాజు, నక్కల రవీందర్ రెడ్డి, అయిల్నేని ఆనందరావు, ఎల్ల రాజన్న, చెక్కపెల్లి మోహన్ రెడ్డి, గంగారాం, బుర్ర ప్రవీణ్, జలగం అజిత్ రావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

తిప్పన్న పేటలో..

స్థానిక టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కొంత మంది యువకులు పార్టీలో చేరారు. జగిత్యాల మండలం తిప్పన్నపేట మున్నూరుకాపు సంఘం నుంచి 50మంది, ధరూర్‌కు చెందిన మరికొంత మంది యువకులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రౌతు గంగాధర్, నాయకులు పాలెపు రాజు, నక్కల రవీందర్ రెడ్డి, అయిల్నేని ఆనందరావు, ఎల్ల రాజన్న, చెక్కపెల్లి మోహన్ రెడ్డి, గంగారాం, బుర్ర ప్రవీణ్, జలగం అజిత్ రావు, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లంపెల్లి ఎత్తిపోతలతో చెరువులు నింపాలి

మేడిపల్లి: ఎల్లపెల్లి ఎత్తిపోతలతో గోవిందారం గ్రామంలోని ఇందిరమ్మచెరువు, గోవిందరాజుల చెరువులు నిపాలని కోరుతూ సర్పంచ్ తోకల నర్సయ్య ఆధ్వర్యంలో గోవిందారం గ్రామ పెద్దలు జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమను కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిస్థితులు అమెకు వివరించారు. వర్షభావంతో గోవిందారం పరిసర గ్రామాల ప్రజలు తాగు, సాగునీటికి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. స్పందించిన చైర్‌పర్సన్ నీటి పారుదల శాఖ మంత్రితో మాట్లడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

కోడి పందేలు ఆడుతున్న 17 మంది అరెస్టు

ఆరు పందెం కోళ్లు, 17 మోటార్ బైక్‌లు, రూ.50,500 నగదు స్వాధీనం



నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : వెల్గటూర్ మండలం స్తంభంపెల్లిలో కోడి పందేలు ఆడుతూ పట్టుబడిన 17 మంది నిందితులను జిల్లా ఎస్పీ అనంత శర్మ మంగళవారం అరెస్టు చూపించారు. జగిత్యాలలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి శివారు ప్రాంతంలో పెద్ద ఎత్తున కోడి పందేలు ఆడుతున్నారు. దాదాపు 100 మందికి పైగా జనం ఆ పందేలను చూసేందుకు వెళ్లారు. అయితే ఎస్పీ అనంతశర్మకు సోమవారం సాయంత్రం కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ఆయన ధర్మపురి సీఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర్లును అప్రమత్తం చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు పోలీసులతో కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. దీంతో 17 మంది పట్టుబడగా, మరో 8 మంది పారిపోయారు. ఇందులో ఓ ఎంపీటీసీ కూడా ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వారి వద్ద నుంచి 16 సెల్‌ఫోన్‌లు, 17 మోటార్ సైకిళ్లతో పాటు రూ.50,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆరు పందెపు కోళ్లు పట్టుబడగా, మరికొన్ని పందెపు కోళ్లతో నిందితులు పారిపోయారు. రెండు కత్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలను హైకోర్టు నిషేధించిందని, సహజంగా సంక్రాంతి, దసరా పండుగ సందర్భంగా ఆడుతుంటారని, స్తంభంపెల్లికి ఆ చరిత్ర కూడా ఉందని ఎస్పీ అనంత శర్మ వెల్లడించారు. జంతువులను హింసించడం నేరమని, సెక్షన్ 9 1 బి కింద కేసు పెట్టడంతో పాటు గేమింగ్ యాక్ట్ కింద కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. పారిపోయిన నిందితులను కూడా పట్టుకుంటామన్నారు.

ఈ సందర్భంగా కోడి పందేలు ఆడుతున్నవారిని పట్టుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

పెద్దపల్లిటౌన్: మండలంలోని రంగంపల్లి ఆర్టీఏ కార్యాలయం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన సమయం సరిగ్గా తెలియరానప్పటికీ మొదటి వాహనం ఢీకొట్టగానే మహిళ మృతి చెంది రోడ్డుపై పడి ఉంది. రాత్రి వాహనాల రాక పోకలు ఎక్కువగా ఉండడంతో మరి కొన్ని వాహనాలు మహిళపై నుంచి పోవడంతో మృతదేహం నుజ్జునుజ్జయ్యింది. తెల్లవారు జామున అటువైపుగా వస్తున్న వ్యక్తి పెద్దపల్లి ఎస్ఐ జగదీష్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవశేషాలను పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మహిళకు సంబంధిన వారు ఎవరు రాలేదు. వయస్సు కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. నడుముకు చిల్లర నాణేలు కట్టుకుని ఉన్నట్లు, రెండు జాకెట్లు వేసుకున్నట్లు గుర్తించిన పోలీసులు మతిస్థిమితం కోల్పోయిన మహిళగా ప్రకటించారు. బుధవారం ఉదయం వరకు శవాన్ని ఇక్కడే ఉంచి మహిళ తాలుకు వ్యక్తులు ఎవరు రాకపోతే నగరపంచాయతీకి అప్పగించి ఖననం చేయిస్తామని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

మృతిపై పలు అనుమానాలు



ఆత్మహత్యకు పాల్పడ్డ అఖిల

ధర్మపురి: ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట గ్రామపంచాయితీ పరిధిలో గల దుబ్బలగూడెంలో మ్యాకల అఖిల (16) అనే పదవ తరగతి విద్యార్థిని మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండల కేంద్రంలో గల కేజీబీవీలో చదువుతున్న అఖిల ఇటీవల జాండీస్‌తో బాధపడుతుండగా ఆగస్టు 1న తల్లి లక్ష్మి ఆసుపత్రిలో వైద్యం చేయించడం కోసం ఇంటికి తీసుకొచ్చింది. తల్లిదండ్రులు మంగళవారం గ్రామంలో కూలీ పనులకు వెళ్లారు. సాయంత్రం తల్లి లక్ష్మి ఇంటికి వచ్చి చూసే సరికి అఖిల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెంది ఉంది. అఖిల మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామక్రిష్ణ గ్రామానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అఖిల మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లో కాల్స్ డాటా సేకరిస్తున్నారు. రాత్రి వరకు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

అటవీ ప్రాంతంలో చిరుతపులి కళేబరం

● పరిశీలించిన మెట్‌పల్లి సబ్ కలెక్టర్, ఫారెస్టు అధికారులు ● అనారోగ్యమే కారణమంటున్న అధికారులు



చిరుతపులి కళేబరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో గల అటవీ ప్రాంతంలోని చిన్నయ్య, పెద్దయ్య లొద్ది సమీపంలో మంగళవారం ఓ చిరుత పులి కళేబరం లభించింది. సంఘటన సమాచారం తెలుసుకున్న మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారుఖ్ అలీ, జిల్లా ఫారెస్టు అధికారి రమేశ్ హుటాహుటిన రాజేశ్వర్‌రావుపేటకు వచ్చి చిరుతపులి కళేబరాన్ని పరిశీలించారు. అనారోగ్యం కారణం వల్లే చిరుత పులి మరణించి ఉంటుందన్న అనుమానాలను అధికారులు వ్యక్తం చేశారు. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని అటవీ ప్రాంతంలో గల చిన్నయ్య, పెద్దయ్య లొద్ది ప్రాంతంలో హరితహారం పనులను పర్యవేక్షించడానికి గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఈజీఎస్ ఫీల్డు అసిస్టెంట్ శ్రీనివాస్‌లు వెళ్లారు. ఆ సమయంలో చిన్నయ్య, పెద్దయ్య లొద్ది వద్ద అనుమానస్పదస్థితిలో సుమారు మూడు సంవత్సరాల వయస్సు గల ఓ చిరుత పులి కళేబరం పడిఉండడాన్ని గమనించారు. వెంటనే విషయాన్ని అధికారులకు అందించారు. ఫారెస్టు బీటు అధికారి సురేశ్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు చేరవేశారు. వెంటనే మెట్‌పల్లి సబ్ కలెక్టర్, జిల్లా ఫారెస్టు అధికారి, పశువైద్యాధికారి మనీషా వచ్చి కళేబరాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కళేబరాన్ని హైద్రాబాద్‌లోని ప్రత్యేక ల్యాబ్‌కు తరలించి వివరాలు సేకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వేసిన ఉచ్చులో చిక్కుకొని చిరుత మృతి చెంది ఉంటుందన్న అనుమానాలు సైతం చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో రాజేశ్వర్ రావుపేట శివారులో చిరుత కళేబరం లభించడం స్థానికంగా కలకలం రేపింది. ప్రతినిత్యం ఈ పరిసర ప్రాంతంలో పలువురు వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులు సంచరిస్తుంటారు. తొలిసారిగా చిరుత సంచారం వ్యవహారం వెలుగులోకి రావడం మండలంలో చర్చనీయాంశమైంది.

దాడి కేసులో ముగ్గురికి జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: చిన్న తగదాలో ఒక వ్యక్తిని కర్రలతో కొట్టి గాయపర్చడంతో అతను చనిపోయిన నేరంలో నిందితులైన మంచినీల్ల సూర్యబాబు (35), మంచినీల్ల కుమారస్వామి (26), మంచినీల్ల లింగయ్య (55)లకు ఆరు నెలల జైలు శిక్ష ఒకొక్కరికి 25 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎవి పార్ధసారధి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వెల్గటూర్ మండలం అంబారిపేటకు చెందిన బొర్లకుంట నర్సయ్య, కనకయ్యలు అన్నదమ్ములు.

వీరి ఇంటి వెనకాల భూమిని అదే గ్రామానికి చెందిన మంచినీల్ల లింగయ్య అతనికు మారులు సూర్యబాబు, కుమారస్వామిలుకొన్నారు. దానిలో పండ్ల చెట్లు పెట్టారు. ఆ చెట్లు పెద్దగై ఆ చెట్టు కొమ్మలు నర్సయ్య ఇంటిపైకి వచ్చాయి. దాంతో నర్సయ్య చెట్లకొమ్మలు కొట్టి వేయాలని పలుమార్లు లింగయ్య కుటుంబసభ్యులకు తెలిపినా ఫలితం లేకపోయింది. 2014 సెప్టెంబర్ 10న చెట్లకొమ్మలు నరకాలని తీవ్రంగా హెచ్చరించిన నర్సయ్య, కనకయ్యలపై లింగయ్య అతని కొడుకులు సూర్యబాబు, కుమారస్వామి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించగా నర్సయ్య చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఈ సంఘటనపై మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదుపై వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేయగా పెద్దపల్లి సీఐ ప్రశాంత్‌రెడ్డి దర్యాప్తు జరిపారు.

గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

కోరుట్ల: గల్ఫ్ మోసాలకు పాల్పడుతూ అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిందితుల అరెస్టు చూపుతూ సీఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్ నిందితుల వివరాలను వెల్లడించారు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాదర్ అను వ్యక్తి కొన్ని రోజులుగా పలువురిని గల్ఫ్ దేశాలకు పంపిస్తూ డబ్బులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ఓ మహిళను గల్ఫ్ దేశానికి పంపించగా అక్కడ మోసం జరిగినట్లు గ్రహించిన మహిళ స్వదేశానికి తిరగి వచ్చింది. తిరిగి గంగాధర్‌కు పరిచయమైన దొబ్బల బాబు అను వ్యక్తి సహాయంతో మరోమారు గల్ఫ్ దేశానికి వెళ్లింది. అక్కడ మరోమారు మోసానికి గురైనట్లు గ్రహించిన సదరు మహిళ కోరుట్ల పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కోరుట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో మోసానికి పాల్పడుతున్న కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాధర్, దిబ్బల బాబులపై కేసు నమోదు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఇద్దరి నిందితుల అరెస్టును చూయించారు. కేసు పరిశోధనలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్‌లను కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కొద్ది సంవత్సరాలుగా వట్టిపోతున్నది. గలగలా పారే గోదావరి ఈ ప్రాజెక్టు కాలువల ద్వారా తమ పంటపొలాలకు చేరి సిరులు పండిస్తాయని భావించిన రైతులు ఆయకట్టుకు నీరందక అప్పులపాలవుతున్నారు. ప్రాజెక్టును ప్రారంభించి యాభై ఏళ్లు పూర్తయినా ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందడం లేదు. నిర్దేశిత ఆయకట్టుకు నీరందకుండానే ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీల నుంచి 90 టీఎంసీలకు, చివరకు 80 టీఎంసీలకు పడిపోయింది.



● వరద కాలువే కీలకం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండిన సందర్భాల్లో వరద నీటిని వృథాగా పోనివ్వకుండా మధ్య, దిగువ మానేరులకు తరలించడానికి ఉద్దేశించి తవ్విన వరదకాలువ ద్వారా దశాబ్ధంలో మూడుసార్లు మినహా నీరు వదిలింది లేదు. వట్టిపోతున్న శ్రీరాంసాగర్‌కు వరద కాలువే ఇప్పుడు జలకళను సంతరింపజేసి పునర్జీవాన్ని ఇవ్వనున్నది. శ్రీరాంసాగర్‌కు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన ఉన్న గోదావరి జలాలను వినియోగించుకొని తెలంగాణ జిల్లాలన్నింటిని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నుంచి రూపుదిద్దుకున్న ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ ఇప్పుడు మరో కొత్త ఆలోచనకు పురుడు పోసి శ్రీరాంసాగర్‌కు జలకళను తీసుకువస్తున్నది. వృథాగా ఉన్న వరద కాలువను ఉపయోగించుకొని ఎస్సారెస్పీకి దిగువ నీటిని మళ్లించి దానికి పునర్జీవం చేయడం ద్వారా 9 లక్షల 73 వేల ఎకరాలకు సాగునీరందివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.

● కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అన్నారం, సుందిల్ల, ఎల్లంపల్లి బ్యారేజీల ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో తీసుకొని వచ్చి వరద కాలువలో వేసి మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాంలతోపాటు మల్లన్నసాగర్, తదితర రిజర్వాయర్లను నింపాలని తొలుత భావించారు. ఆ తర్వాత ఇదే వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరును తీసుకవెళ్లవచ్చుకదా అనే ఆలోచనకు వచ్చారు. నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు పలు విడతలుగా ఎస్సారెస్పీ, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లి ద్వారా వరదకాలువలోకి రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోయనున్న నీటి నుంచి ఒక టీఎంసీని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించాలని తలపెట్టారు.

● ఎల్లంపల్లి నుంచి వచ్చే నీరు ఎస్సారెస్పీ వరద కాలువలో 102వ కిలో మీటర్ వద్ద కలుపుతారు. దీని నుంచి మిడ్ మానేరుకు గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుంది. ఈ పాయింట్ వద్దే ఇదివరకే క్రాస్ రెగ్యులేటర్ ఉంది.

● దీనిపైన 99వ కిలోమీటర్ వద్ద పంపుహౌస్‌ను నిర్మించి 250 క్యూమెక్స్(8828.6 క్యూసెక్కులు) నీటిని 10 మీటర్ల మేర లిఫ్టు చేస్తారు. ఆ తర్వాత మరో రెండు దశల్లో ఎత్తిపోతలు చేపట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 102వ కిలో మీటర్ నుంచి 33 మీటర్ల ఎత్తున నీటిని లిఫ్టు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలు చేపట్టడానికి 1061 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఇందుకోసం 156 మెగావాట్ల విద్యుత్ కూడా అవసరమవుతుంది.

● మూడు పంపుహౌస్‌లలో 6.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది పంపుల చొప్పున అమర్చి పైకి నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 68వ కిలోమీటర్ వద్ద, 34వ కిలోమీటర్ వద్ద, 0.10 కిలోమీటర్ వద్ద మూడు పంపుహౌస్‌లను నిర్మించి రోజుకు ఒక టీఎంసీ నీటిచొప్పున 60 రోజుల్లో 60 టీఎంసీల నీరును శ్రీరాంసాగర్ లో ఎత్తిపోస్తారు.

● పది నెలల కాలంలో పూర్తి చేసి 2018 వర్షాకాలంలో ఎస్సారెస్పీకి జలకళ తీసుకువచ్చి ఆయకట్టు మొత్తానికి నీరందించాలని ప్రభు త్వం భావిస్తున్నది. 1,061 కోట్లతో నిర్మించనున్న పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

● రేపు శంకుస్థాపన

ఈ పునర్జీవ ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పోచంపాడ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రాజెక్టు పునర్జీవ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి కూడా ఈ సభకు రైతులను తరలించేందుకు ఆయా జిల్లాల మంత్రులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

● ఉమ్మడి జిల్లాకు వరం...

ఎస్సారెస్పీ పునర్జీవ ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అత్యధిక లబ్ధి చేకూరనున్నది. కాకతీయ కాలువ కింద 9 లక్షల పైచిలుకు ఎకరాల ఆయకట్టు ఉండగా 5 లక్షల 73 వేల ఎకరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రైతులవే. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టు మరో 3.25 లక్షల ఎకరాలు ఉంటుంది. కాకతీయ కాలువ ఆధునీకరణ, కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ నింపడం ద్వారా రెండు పంటలకు నీరందుతుందనే ధీమా జిల్లా రైతుల్లో వ్యక్తమవుతున్నది.

● కాకతీయ కాలువ ఆధునికీకరణకు రూ. వెయ్యి కోట్లు

మరోవైపు ధ్వంసమైపోయిన శ్రీరాంసాగర్ కాలువలను ఆధునీకరించడానికి ప్రధానంగా ప్రాజెక్టు దిగువ నుంచి ప్రారంభమయ్యే కాకతీయ కాలువ ఆధునికీకరణకు వెయ్యి కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ కాలువ కింద కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయకట్టు ఉన్నందువల్ల ఆ ఆయకట్టు మొత్తానికి చివరి వరకు నీరందే అవకాశం కలుగుతుంది. శ్రీరాంసాగర్‌కు ఎగువన బాబ్లీతోపాటు మరో 50కిపైగా ఆనకట్టలు నిర్మించడంతో ప్రతిఏటా 30 నుంచి 40, 50 టీఎంసీలకు మించి నీరు వచ్చి చేరడం లేదు. దీంతో ప్రతిఏటా ఎస్సారెస్పీ నిర్దేశిత ఆయకట్టులో సగం కూడా సాగులోకి రావడం లేదు. శ్రీరాంసాగర్ పునర్జీవ ప్రాజెక్టుతో 60 రోజుల్లో 60 టీఎంసీల నీరు రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుంది. దీంతో నిర్దేశిత ఆయకట్టు మొత్తానికి నీరందే అవకాశం కలుగుతుంది.

నేరెళ్ల బాధితులకు అండగా ఉంటాం: మంత్రి కేటీఆర్



బాధితుడితో మాట్లాడుతున్న కేటీఆర్

వేములవాడ: నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని, ఈ సంఘటన జరగడం దురదృష్టకరం, బాధాకరమని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన అనంత రం సంగీత నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరెళ్ల లాంటి సంఘటన జరగాలని ఎవరూ కోరుకోరని, ఇలాంటి ఘటనలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. క్షణికావేశంలో జరిగిన ఘటనలో లారీలను తగులబెట్టారని, ఇదే క్రమం లో పోలీసులు కేసులు పెట్టారని అన్నారు. యాభై ఏళ్ల కాలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చిందో తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో అంతకుమించిన ఆదాయం వచ్చిందని, అలాంటప్పుడు ఇసుక మాఫియా అని ఎలా అంటారని ప్రశ్నించారు. మిడ్ మానేరు ప్రాజెక్ట్‌లో నీటిని నిల్వ చేయడానికి వీలుగా ఇసుకను ఖాళీ చేయిస్తున్నామని, నీళ్లు నిల్వ ఉంచితే ఇసుక తీయడం సాధ్యం కాదని అన్నారు. ఇసుక వాహనాల రద్దీ పెరిగిందని, ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమని అన్నారు. క్షణికావేశంలో లారీలను తగలబెట్టిన క్ర మంలో పోలీసులు కేసులు పెట్టారని, వారిలో దళితులు, ఎస్టీలు, బీసీలు, ఉన్నారని, ఇందులో దళిత కోణం, ఇసుక కోణం అంతకంటే లేదని అన్నారు. బాధితులతో మాట్లాడినపుడు వారెవ్వరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కానీ, దళితులకు సంబంధించిన సమస్యగా మాట్లాడలేదని, పోలీసులు తమను హింసించారని, ఆ అధికారం వారికి ఎవరు ఇచ్చారని అడిగారన్నారు. ఈ ఘటనపై డీఐజీతో విచారణ జరుగుతుందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారికి చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉంటామన్నారు. అన్ని పార్టీల నాయకులు వచ్చి విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని, వారు దుమ్మెత్తిపోసినా వారి తిట్లు ఎప్పుడూ దీవేనలగానే భావిస్తామన్నారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం తరుపున మెరుగైన వైద్యం అందించడానికి అభ్యంతరం లేదని, హైదరాబాద్ తీసుకవెళ్లి వైద్య సేవలు అందించడానికి, అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేవిధంగా వారి న్యాయవాదులతో మాట్లాడుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. జరగని తప్పును తప్పుగా చిత్రీకరించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించి మళ్లీ మాకే ఓటు వేయాలని కోరే కుసంస్కారం తనకులేదన్నారు. సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ పాల్గొన్నారు.

'పొన్నం' దీక్ష భగ్నం...



దీక్ష భగ్నం చేసేందుకు వచ్చిన పోలీసులతో నాయకులు వాగ్వావాదం, పొన్నం ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న కోదండరాం

ఆంధ్రజ్యోతి, ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం వేకువ జామున పోలీసులు భగ్నం చేశారు. ఆనంతరం ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఆసుపత్రిలో చేర్పించినా తన దీక్షను కొనసాగిస్తానని ఎట్టి పరిస్థితుల్లోనూ దీక్షను విరమించేది లేదని పొన్నం చికిత్స తీసుకోవడానికి నిరాకరించాడు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ ఆందోళనను ఇతర రూపాల్లో మరింత ఉధృతంగా చేసేందుకు జిల్లా కాంగ్రెస్ బాధ్యత తీసుకుంటుందని ఆరోగ్యం కాపాడుకొని మెడికల్ కాలేజి సాధించే వరకు పోరాటం కొనసాగించడానికి చికిత్స చేయించుకోవాలని సూచించారు. దీంతో పొన్నం ప్రభాకర్ చికిత్సకు అంగీకరించడంతో ఉదయం 10 గంటలకు ఆయనకు సెలైన్ ఎక్కించడం ప్రారంభించారు. మంగళవారం తెల్లవారు జామున పొన్నం ప్రభాకర్‌కు నిమ్స్ వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. ఆయన షుగర్ లెవల్ పడిపోవడంతో ఆరోగ్యం దిగజారిపోతున్నదని కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో పోలీసులు ఉదయం 3.30నిమిషాలకు దీక్ష శిబిరానికి చేరుకుని చుట్టు ముట్టారు. ఈ సమయంలో కార్యకర్తలకు పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఆనంతరం దీక్ష శిబిరం వెనకనుంచి ఒక్కసారిగా పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు చుట్టు ముట్టి అప్పటికే సిద్దం చేసిన ఇంటర్ సెప్టర్ వాహనం ద్వారా 4.40కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొదట వైద్యానికి నిరాకరించిన పొన్నం ప్రభాకర్ అనంతరం వైద్యులు పార్టీ నేతల సూచనల మేరకు వైద్య చికిత్సలకు అంగీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందిస్తున్నారు. పొన్నం ప్రభాకర్‌ను టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలివచ్చినా అతన్ని చూసేందుకు ఎవరిని అనుమతించలేదు.

● జిల్లావ్యాప్తంగా ఆందోళనలు...

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించి దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద కూడా కాంగ్రెస్ ధర్నా నిర్వహించి అనంతరం రాస్తారోకో చేసింది. రామడుగులో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనే వారు నిరసన ప్రదర్శన చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. గంగాధర మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరగతులను బహిష్కరింపజేసి ఆ తర్వాత ధర్నా నిర్వహించారు. చొప్పదండిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. హుజూరాబాద్‌లో ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా, రాస్తారోకో చేయగా, శంకరపట్నం, కొత్తపల్లి, జమ్మికుంటలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. హుజూరాబాద్‌లో సీఎందిష్టిబొమ్మను దహనం చేశారు. వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రామడుగులో మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు.

అక్కడికక్కడే పరిష్కారం

● గ్రామాలకు తరలిన రెవెన్యూ అధికారులు ● స్థానికంగా విచారిస్తూ భూముల రికార్డులు సవరణ



ఆమె ఇంటి వద్దే రాజవ్వ రికార్డులను పాస్‌బుక్‌లో సరిచేస్తున్న వీఆర్‌వో

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణ షురూ అయింది. అనేక ఏళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారానికి గ్రామం యూనిట్‌గా సర్వే మొదలైంది. గడప గడపకు తిరుగుతూ పాస్ బుక్‌లు పరిశీలిస్తూ, పహణీలు సరి చూస్తున్నారు. ఏ భూమి ఎవరి పేరు మీద ఉంది.. ఎవరెవరు అనుభవదారులు, ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు. దానికి జల వనరులు ఏమిటో.. పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. కొన్ని చోట్ల సబ్ డివిజన్ ఖాతా నెంబర్లు లేకపోవడంతో అప్పటికప్పుడే సరి చేస్తూ పట్టాదారుని సంతకం తీసుకుంటున్నారు. రైతు పేరు, సర్వే నెంబర్, భూమి విస్తీర్ణం, ఎక్కువ, తక్కువలు సరి చేయడం, పేర్లలో మార్పులు, సబ్ డివిజన్ నెంబర్లను అక్కడే రైతుతో మాట్లాడి వెంట వెంటనే మార్పులు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భూమి రికార్డులను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని, ఎక్కడా మళ్లీ ఎలాంటి ఇబ్బందులు ఉండకుండా చూడా లని ఆదేశించారు. కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్ ఆదేశాల మేరకు జిల్లాలో భూమి రికార్డుల ప్రక్షాళన ప్రారంభించారు. జిల్లా యంత్రాంగం అంతా గ్రామాలకు చేరుకుని పనులు మొదలుపెట్టారు.

జిల్లాలో 266 రెవెన్యూ గ్రామాలు

జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్‌లు ఉండగా, మొత్తం 266 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. జగిత్యాల డివిజన్‌లో 183 రెవెన్యూ గ్రామాలు ఉండగా, మెట్‌పల్లి డివిజన్‌లో 83 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. జగిత్యాల జిల్లా భౌగోళికంగా 6,61,682 ఎకరాల 23 గుంటల్లో విస్తరించి ఉంది. జగిత్యాల డివిజన్ 4,02,574 ఎకరాల 38 గుంటల్లో విస్తరించి ఉండగా, మెట్‌పల్లి సబ్ డివిజన్ 2,59,107 ఎకరాల 25 గుంటలు విస్తరించి ఉంది. జిల్లాలో 1,62,763 సర్వే నెంబర్లు ఉండగా, ఇందులో జగిత్యాల డివిజన్‌లో 93,493 సర్వే నెంబర్లు, మెట్‌పల్లి డివిజన్‌లో 69,270 ఉన్నట్లుగా గుర్తించారు. జిల్లాలో 3,92,373 రికార్డులను సవరించాలని గుర్తించారు. జగిత్యాల డివిజన్‌లో 2,38,920 రికార్డులను, మెట్‌పల్లి డివిజన్‌లో 1,53,453 రికార్డులను సవరించాలని గుర్తించారు. ఇందులో అత్యధికంగా సబ్ డివిజన్ ఖాతాలు లేకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కలెక్టర్ శరత్ ఆదే శాల మేరకు ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్, మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీలు మండలాలవారిగా తహసీల్దార్లు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు, డీటీలు, ఇతర కార్యాలయ సిబ్బంది తో సమావేశాలు పెట్టారు. సామూహికంగా పహణీల్లో ఉన్న తప్పులను సవరించారు.

గ్రామాలకు వెళ్లిన రెవెన్యూ దండు

భూమి రికార్డులను శుద్ధీకరణ చేయడంలో భాగంగా జిల్లా రెవెన్యూ అధికార యంత్రాంగం గ్రామాల బాట పడుతోంది. చాలా కాలంగా భూములు క్రయ, విక్రయాలు జరిగినప్పటికీ పహణీల్లో మాత్రం మార్పులేదు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్లు అయినప్పటికీ సబ్ డివిజన్ నెంబర్లు లేకపోవడంతో రైతులు, పట్టాదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో గ్రామాన్ని ఒక్కో వీఆర్‌వోకు కేటాయించారు. దీనికి తోడు మరికొన్ని గ్రామాలకు ఇటీవలే వీఆర్‌ఏలుగా ఉద్యోగం సాధించిన వారికి చిన్న చిన్న గ్రామాలను కేటాయించారు. మరికొన్ని చోట్ల డీటీలు, ఆర్‌ఐలకు కూడా గ్రామాలను అప్పగించారు. వీరు గ్రామానికి వెళ్లి గడప గడపకు తిరుగుతూ వారి పాస్‌బుక్‌ల ఆధారంగా వివరాలు సేకరిస్తున్నారు. రైతుకు పహణీ చూపిస్తూ అన్ని సక్రమంగా ఉన్న ట్లయితే రైతు చేత సంతకం పెట్టించుకుంటున్నారు. జగిత్యాల



తన రికార్డులు సరి చూసుకుని ఇంటి వద్దనే పహణీలో సంతకం పెడుతున్న రైతు శంకరయ్య

జిల్లాలో మంగళవారం గ్రామం యూనిట్‌గా సర్వే ప్రారంభమైంది. ఆర్డీవో డాక్టర్ జి.నరేందర్ సర్వే తీరును తనిఖీ చేశారు.

ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే సమస్యలకు స్వస్తి

భూమి సమస్యలకు శాశ్వతంగా స్వస్తి పలకాలనే ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూమి రికార్డుల శుద్ధీకరణ వేగవంతంగా సాగుతోంది. అయితే సేకరించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. భూమి రికార్డుల ప్రక్షాళనలో భాగంగా గ్రామం, ఆబి, తాబి, శ్మశాన వాటికలు, నద్ది నాలా, రోడ్డు, శిఖం, వక్ఫ్, దేవాలయం, భూదాన్, అసైన్డ్, అన్యాక్రాంతమైన అసైన్డ్, అసైన్డ్ వేకెట్, వ్యవసాయ యోగ్యమైన భూములు, వ్యవసాయానికి యోగ్యం లేని భూములు, ప్రభుత్వం సేకరించిన పట్టా భూములు, డిపార్ట్‌మెంట్ భూములు, క్వారీల కోసం సేకరించిన భూములు, వ్యవసాయేతర భూములు, అటవీ భూములు, ఆర్ అండ్ ఆర్ భూములు, వివాదస్పద భూములు ఇలా 33 రకాల భూముల వివరాలను సేకరిస్తున్నారు.

ఇంటికి వచ్చి సరి చేయడం ఇదే మొదటిసారి

వనపర్తి శంకరయ్య, రైతు, వెంగళాపూర్



రెవెన్యూ అధికారులు ఇంటికి వచ్చి రికార్డులు సరిచేయడం ఇదే మొదటిసారి. గతంలో మేము భూమి కొనుగోలు చేసినప్పుడు పహణీకి ఎక్కక ఇబ్బందులు పడ్డాం. ఐదారుసార్లు ఆఫీస్‌కు కూడా పోయివచ్చాం. ఇప్పుడు ఇంటికి వచ్చే రికార్డులు సరి చేసి సంతకాలు తీసుకున్నారు. సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు.

పాస్‌బుక్‌లో తప్పులు సరి చేశారు..

వనపర్తి రాజవ్వ, వెంగళాపూర్



మాకు ఊరి చివర భూమి ఉంది. కొంత అవసరం కోసం అమ్ముకున్నాం. ఇంకొంత భూమి ఉంది. పాస్‌బుక్‌లో కొన్ని తప్పులు ఉన్నాయి. పోయిన ఏడాది సవరించాలని దరఖాస్తు పెట్టుకున్నాం. ఇప్పుడు ఇంటికి వచ్చి పాస్ బుక్‌లో తప్పులు సరిచేశారు. దీనికోసం ఎన్నో ఇబ్బందులు పడ్డాం.

పారదర్శకంగా రికార్డుల సవరణ

డాక్టర్ జి.నరేందర్, ఆర్డీవో, జగిత్యాల



రెవెన్యూ రికార్డుల సవరణ పారదర్శకంగా నడుస్తోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల డివిజన్‌లోని 183 రెవెన్యూ గ్రామాల్లో శుద్ధీకరణ పనులు సాగుతున్నాయి. గ్రామంవారిగా ఒక్కో అధికారికి బాధ్యతలు అప్పగించాం. శుద్ధీకరణ పూర్తయ్యేవరకు ఆ అధికారికే బాధ్యతలు అప్పగించాం.

హరితహారం లక్ష్యంపై దృష్టి పెట్టాలి

● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్ ● కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : హరితహారం లక్ష్యంపై దృష్టి పెట్టి దానికి అనుగుణంగా చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో హరితహారం, ఓడీఎఫ్, మిషన్ భగీరథ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పీ సింగ్ మాట్లాడుతూ సమయానుకూలంగా మొక్కలు నాటడం ముఖ్యమని, మొక్కలు నాటడంలో వేగం పెంచాలన్నారు. నాటిన మొక్కలకు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలన్నారు. ఈత మొక్కలు నాటడంపై దృష్టి పెట్టాలన్నారు. హరితహారం ఒక ఉద్యమంలా తీసుకుని 100 శాతం లక్ష్యం పూర్తి చేయాలన్నారు. పట్టణంలో స్మృతివనం ఏర్పాటు చేయాలన్నారు. ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లలో అవెన్యూ ప్లాంటేషన్‌ను చేపట్టాలన్నారు. బహిరంగ మల విసర్జన రహిత జిల్లాలుగా ప్రకటించే చర్యను వేగవంతం చేయాలన్నారు. 15, ఆగస్టు వరకు లక్ష్యం ఉన్న జిల్లాలను పూర్తి చేసుకుని ఓడీఎఫ్ జిల్లాలుగా ప్రకటించాలన్నారు. మిషన్ భగీరథ పనులు ఈ సంవత్సరాంతంలో పూర్తి చేసి, ఇంటింటికీ నల్లా ద్వారా నీరందించే పనులు వేగవంతం చేయాలన్నారు. ట్యాంక్, ఇంట్రా విలేజ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్, పైపులైన్‌లాంటి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 18,690 ఓహెచ్‌ఎస్‌ఆర్‌లకు గాను 12,248 పనులు అప్పగించగా, 10,347 పనులు గ్రౌండింగ్ చేశారని, కేవలం 1237 పనులు పూర్తయ్యాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ పనులతో పాటు పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరా పనులను సమాంతరంగా చేపట్టాలన్నారు. కలెక్టర్లు సమీక్షలు, క్షేత్ర సందర్శనలు చేసి, నిర్మాణ సమయాల్లో వేగం పెంచాలన్నారు. కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ఆదేశాల ప్రకారం నిర్ణీత సమయంలోగా లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. సమీక్షలు, క్షేత్ర సందర్శనలు చేసి అధికారులకు ఆదేశాలు ఇచ్చి పనులు వేగవంతం చేస్తున్నా మన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి డీఆర్‌వో టి.శ్యాంప్రకాశ్, డీఆర్‌డీవో అరుణశ్రీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

గల్ఫ్ వలస జీవికి కిడ్నీ సమస్య

● హైదరాబాద్‌లోని నిమ్స్‌లో ఐదు మాసాలుగా చికిత్స
● ఆపన్నహస్తం కోసం కుటుంబసభ్యుల ఎదురుచూపులు

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉపాధి నిమిత్తం గల్ఫ్‌కు వెళ్లిన వలసజీవికి కష్టాలు వచ్చాయి. అప్పు చేసి గల్ఫ్‌కు వెళ్లిన ఆయన అనారోగ్యం పాలు కాగా, రెండు కిడ్నీలు చెడిపోయి ఐదు మాసాలుగా హైదరాబాద్ లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నెల 19న కిడ్నీలు మార్చేందుకు ఏర్పాట్లు చేస్తుండగా, తక్షణం రూ.60 వేలు కావాలని నిమ్స్ వైద్యులు సూచించడంతో ఆర్థిక సహాయం కోసం కుటుంబ సభ్యులు చేతులు చాచుతున్నారు. జగిత్యాల మండలంలోని జాబితాపూర్‌కు చెందిన సామాన్య రైతు పొనిశెట్టి మల్లయ్య-లక్ష్మి దంపతులకు నలుగురు ఆడ పిల్లల తర్వాత రవీందర్ జన్మించాడు. మల్లయ్య కష్టపడి ఇద్దరు ఆడ పిల్లల పెళ్లి చేశాడు. మరో ఇద్దరు అక్కల పెళ్లి చేయడం కోసం 19 ఏళ్ల వయస్సులోనే రవీందర్ గల్ఫ్‌బాట పట్టాడు. అక్కడే హోటల్‌లో పని చేస్తూ ఇద్దరు అక్కల వివాహం చేశాడు. చిన్న అక్క పెళ్లి కోసం చేసిన బాకీ ఇంకా తీరలేదు. 2017, ఫిబ్రవరి 10న తలనొప్పితో దుబాయ్‌లోని ఆస్టర్ ఆస్పత్రిలో చేరాడు. వైద్య పరీక్షలు చేసి కిడ్నీ ఫెయిల్ అయినట్లు వైద్యులు తేల్చారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రవాసీ కార్మిక సంఘం అధ్యక్షుడు కడార్ల రంజిత్ ఏర్పాట్లు చేసి జగిత్యాలకు పంపించారు. ఫిబ్రవరిలో జగిత్యాలకు వచ్చిన ఆయన పరిస్థితి విషమించడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చేరాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరామర్శించి, మెరుగైన చికిత్స కోసం నిమ్స్‌కు తరలించారు. 19న కిడ్నీలు మార్చేందుకు వైద్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.



చికిత్స పొందుతున్న రవీందర్

చేతిలో చిల్లిగవ్వ లేదని ఎవరైనా దాతలు ఆదుకోవాలని కుటుంబీకులు వేడుకుంటున్నారు. ఎవరైనా సహాయం చేయదలుచుకున్నట్లయితే సెల్ నెం:7702884275 నెంబర్‌కు ఫోన్ చేయాలని, లేదా ఎస్‌బీఐ అకౌంట్ నెంబర్ 340428 28807కు డబ్బులు పంపించాలని వారు వేడుకుంటున్నారు.

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్



టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?
బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.
టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?
బిట్టు : !!!!!!!!!!!!



బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్



బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటిసారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె దిడ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హాహాహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్



1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.

సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR INORBIT MALL ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR RK COMPLEX ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR CENTRAL MALL సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR FORUM MALL ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX GVK జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX M.P. Mall ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
BIG Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis KUKATPALLY మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN GPR జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ATTAPUR ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN CINE SQUARE సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
BVK MULTIPLEX L.B.NAGAR విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
S2 CINEMAS ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
SVC సంగీత 70 ఎంఎం ఎ/సి - రామచంద్రాపురం
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

మల్లిఖార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి
శ్రీరాములు 70 ఎ/సి - మూసాపేట
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
శివ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
SVR శివశక్తి 70 ఎంఎం - కాప్రా
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్
లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట
విష్ణు 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం - మాదాపూర్
రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు
సాయిరాజా 70 ఎంఎం - ముషీరాబాద్
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర
శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
కృష్ణ సినిమా ఎంఎం ఎ/సి - నాగారం
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
జగదాంబ 70 ఎంఎం - ఘట్‌కేసర్
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా 70 ఎ/సి - ఆలియాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - మహేశ్వరం
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN జీపీఆర్ ఎ/సి - కూకట్‌పల్లి	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్	MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	Cinepolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	Cinepolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45	ఎ/సి - 11.00,2.15,6.15
PVR 10.10,1.35,4.10,7.35,10.45	ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00	- 11.00,2.15,6.00,9.15
PVR 10.10,12.45,4.20,7.15,10.50	ASIAN - 10.30,4.30,7.40,10.40
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00	ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
INOX 10.10,1.20,4.20,7.20,10.30	ASIAN - 10.30,4.25,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
10.10,1.20,7.35,10.50	Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
ఎ/సి - 10.15,4.30,10.45	MULTIPLEX ఎ/సి - 10.40,1.40,4.30
Cinepolis 10.00,4.20,7.20,10.40	ASIAN - చింతల్ 11.15,6.30
Cinepolis 10.00,4.20,7.40,10.40	ASIAN - 10.30,4.25,6.55,10.30
Cinepolis 10.10,4.10,7.30,10.45	GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
10.00,4.20,7.30,10.20	

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15	**విజేత** ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	**వెంకటేశ్వర** - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	**కళ్యాణి** - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00	**రంగ** ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	**సంతోష్** - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	**శారదా** ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00	**స్వప్న** కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	**జగదాంబ** - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15	**శ్రీరామా** - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00	**కృష్ణ** సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	**శ్రీదేవి** ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30	**మహేశ్వరి** - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15	**జ్యోతి** ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00	**ముకుంద్** ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00	**రుక్మిణి** ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	**లక్ష్మి** కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	**వెంకటసాయి** - కీసర 11.00,2.00,6.00,9.00	RK Media 7799777904



లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

PRASADS - 12.45PM	Cinepolis - 2.00PM
PVR - 05.00PM	Cinepolis - 3.30PM
PVR - 01.30PM	ఎ/సి - 11.15AM
PVR - 10.30PM	ASIAN - 11.00AM
INOX - 4.30PM	ASIAN - 10.50PM
INOX - 11.00PM	- 11.00AM
రామకృష్ణ - వరంగల్	**మహేశ్వరి** - మహబూబ్‌నగర్
కిన్నెరసాని - ఖమ్మం	**అలంకార్** - సూర్యాపేట
ఉషాప్రసాద్ - నిజామాబాద్	**కృష్ణప్రియ** - కోదాడ

N CINEMAS 9000181796

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: థర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది థర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యవదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యవదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I) అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చువరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైస్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న బీజేపీ నాయకులు

జగిత్యాల టౌన్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, స్నేహ భావం పెంపొందుతుందని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు భాజోజీ భాస్కర్ అన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణం లోని పురాతన పాఠశాలలో భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఈర్తి మధుకర్ యాదవ్, నాయకులు అనుమల్ల కృష్ణహరి, కొక్కు గంగాధర్, సుంకేటి దశరథరెడ్డి, బొడ్డు గంగారాం, జున్ను రాజేందర్, రాపర్తి రాజు, తీట్ల అరుణ్, రాజేందర్, మల్లికార్జున్, నర్సింహారెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

హోరాహోరీగా కబడ్డీ, ఖోఖో పోటీలు

ఖోఖోలో 10జట్లు, కబడ్డీలో 22 జట్లు హోరాహోరిగా తలబడ్డాయి. బుధవారం ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మధుకర్ యాదవ్ తెలిపారు.

హరితహారం లక్ష్యం నెరవేర్చాలి

కలెక్టర్ డాక్టర్ శరత్



మెట్‌పల్లి: హరితహారం లక్ష్యాన్ని వందశాతం నెరవేర్చేందుకు అన్ని వర్గాలు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. మంగళవారం వెల్లుల్ల శివారులోని లక్ష్మీనృసింహస్వామి దేవాలయ సమీపంలో మూడో విడత హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతను ప్రతీ ఒక్కరు స్వీకరించాలన్నారు. అంతకుముందు లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దమ్మ గుట్ట సమీపంలో పలు రకాల మొక్కలు నాటారు. డీఆర్డీఏ పీడీ అరుణ శ్రీ, మెట్‌పల్లి తహసీల్దార్ సుగుణాకర్, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, సర్పంచ్ సంటి సునిత సురేశ్, జడ్పీటీసీ సభ్యురాలు మారు విమల సాయిరెడ్డి, వైస్ ఎంపీపీ రాచమల్ల సురేశ్, మెట్లచిట్టాపూర్ సర్పంచ్ సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, నాయకులు గురిజెల రాజారెడ్డి, మారు సాయిరెడ్డి, సంటి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

● ఈ - ఆఫీస్ సేవలు పరిశీలన

పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఈ - ఆఫీస్ సేవలను కలెక్టర్ శరత్ పరిశీలించారు. సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, ఉద్యోగులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్, వెబ్‌సైట్, డిజిటల్ లాక్ కీలు, స్కానర్లు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషా రఫ్ ఫారూఖ్ అలీ, తహసీల్దార్ సుగుణాకర్, డీఏఓ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

● బల్దియా కమిషనర్లతో సమీక్ష

పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జి జేసీ, సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారూఖ్ అలీ, మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్లు నర్సయ్య, వాణిరెడ్డితో కలెక్టర్ సమీక్షించారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఒక్కో మున్సిపల్‌లో రూ.25 కోట్ల నిధులతో చేపట్టాల్సిన పనులపైసమగ్ర సమాచారం అందించాలన్నారు. వందశాతం పూర్తయ్యే పనులను మాత్రమే ఈ పథకంలో చేర్చాలని సూచించారు. డంప్‌యార్డు, స్లాటర్ హౌజ్, మార్కెట్లు, శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు నిధులను కేటాయించా లన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల కిరువైపుల మొక్కల సంరక్షణకుచర్యలు తీసు కోవాలన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

● ధర్మపురి, మల్యాలకు తరలి వచ్చిన భక్తులు

● కోరుట్ల రాహుకేతు ఆలయంలో కాలసర్ప దోష పూజలు



ధర్మపురిలో స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

ధర్మపురి: ధర్మపురి గోదావరి నదిలో మంగళవారం ఉదయం భక్తులు చంద్రగ్రహణ స్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి నదిలో సంకల్పాది పూజలు చేయించుకున్నారు. గ్రహ పీడ వీడాలని కోరుతూ గోదావరి మాతకు మొక్కులు చెల్లించుకున్నారు. బ్రాహ్మణులు, పౌరోహితులకు దాన, ధర్మాలు చేశారు. .

● తెరచిన ఆలయాలు..పూజలు

చంద్రగ్రహణం అనంతరం ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి, అనుబంధ ఆలయాలను మంగళవారం ఉదయం 7,30 గంటలకు తెరిచారు. ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ, వేదబ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు పుణ్యాహవచనం, సంప్రోక్షణ, గ్రహణ శాంతి హోమం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలకు పులికాపు, అభిషేకాది కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం 10 గంటల నుంచి భక్తులను అనుమతించారు.

మల్యాలలో..

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం 9గంటలకు తెరిచారు. ఆలయంలో తిరుమంజనం, అభిషేకం, సంప్రోక్షణ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాన్ని తెరచి భక్తులను అనుమతించారు.

కోరుట్లలో..

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్పగుట్టపై కొలువై ఉన్న రాహు-కేతు దేవాలయంలో మంగళశారం గ్రహణ దోష పూజలను నిర్వహించారు. చంద్రగ్రహణం ముగిసిన అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా గణపతి పూజను నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సామూహిక కాలసర్పదోష పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్ర రాజేందర్‌రావు, గౌరవ అధ్యక్షుడు చిదురాల నారాయణ, అర్చకులు రామకృష్ణ శర్మ, జనార్ధన్, నల్ల రతన్, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కొండగట్టు ఆలయ ఆవరణలో భక్తులు



సామూహిక కాలసర్పదోష పూజల్లో పాల్గొన్న భక్తులు

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



బిందెలతో ఊరేగింపులో పాల్గొన్న యువకులు

మల్యాల: వర్షాల కోసం మంగళవారం మల్యాల మండలం ముత్యంపేటలోని పల్లెమీది వాసులు కప్పతల్లి ఆట ఆడారు. రోకలికర్రకు కప్పను కట్టి ఊరేగించారు. మహిళలు బతుకమ్మ ఆడుతూ వరుణదేవున్ని వర్షాల కోసం కొలిచారు. అనంతరం వరదకాలువ పక్కన హనుమాన్ ఆలయంలో వందలాది బిందెలతో స్వామి వారికి జలాభిషేకం చేశారు. వర్షాలు కురువాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ముల్క మల్లయ్య, పైడిపెల్లి రామారావు, మర్రి మల్లేశం, రవి, రాజేశం, బాలె బీమయ్య, సంజీవ్, కొంక నర్సయ్య, వీరమల్లు, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.